JANA SAINYAM

# జనసైన్యం

ప్రజల పక్షం జనసైన్యం

తెలుగు దినపత్రిక



కరీంనగర్ జిల్లా. సంపుటి 3. సంచిక 279 29 శుక్రవారం మే 2026 ఎడిటర్ గుంటపల్లి స్వామి https://epaper.janasainyam.in పేజీలు: 12 రూ.5

## కేంద్ర దర్యాప్తు సంస్థలు బిజెపి జేబు సంస్థలా?

జనసైన్యం సిటి

కేంద్ర దర్యాప్తు సంస్థలు స్వతంత్రంగా వ్యవహరించకుండా బిజెపి మోడీ ప్రభుత్వం తమ జేబు సంస్థలుగా వాడుకుంటూ ప్రతిపక్ష నాయకులపై దాడులు కొనసాగిస్తుందని, అందులో భాగంగానే కేరళ మాజీ ముఖ్యమంత్రి పినరాయి విజయన్ ఇంటిపై బుధవారం ఈడి దాడులు చేయించిందని సిపిఎం జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవ రెడ్డి ఆరోపించారు.

గురువారం రోజున సిపిఎం పోలిట్ బ్యూరో సభ్యులు, కేరళ మాజీ ముఖ్యమంత్రి పిన రాయ్ విజయన్ ఇంటిపై ఈడి దాడులను ఖండిస్తూ, సిపిఎం కరీంనగర్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో స్థానిక గీతాభవన్ చౌరస్తాలో నల్ల బ్యాడ్జీలతో, ప్లకార్డులతో నిరసన తెలిపారు.

ఈ సందర్భంగా వాసుదేవ రెడ్డి మాట్లాడుతూ రాజకీయ ప్రత్యర్థులను వేటాడిందుకు కేంద్ర ఏజెన్సీలను బిజెపి తమ సొంత జేబు సంస్థలుగా వాడుకుంటుందన్నారు. కేంద్ర అత్యున్నత దర్యాప్తు సంస్థలైన సిబిఐ, ఈడి, ఐటీ, ఎలక్షన్ కమిషన్ను బిజెపి దుర్వినియోగం చేస్తూ, ప్రశ్నించే గొంతులను అణచివేస్తుందన్నారు. అంబానీ, ఆదాని ఇళ్లల్లో, ఆఫీసుల్లో సోదాలు చేస్తే వేలకోట్ల రూపాయల అవినీతి, అక్రమ సొమ్ము దొరకదా అని ప్రశ్నించారు. మనీ లాండరింగ్ అంటూ నిరాధార ఆరోపణలతో విజయన్ ఇంటిపై ఇన్ఫోర్స్మెంట్ డైరెక్టరేట్ (ఈడి) దాడులు చేసిందన్నారు. దేశంలో ప్రశ్నించే వ్యక్తులే టార్గెట్ గా బిజెపి పాలన కొనసాగుతుందన్నారు. ఆర్థిక వ్యవహారాలకు సంబంధించి సిపిఎం నేతలపై ఒక్క కేసు కూడా




సిపిఎం జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవరెడ్డి

లేదని, సిపిఎం విలువలతో కూడిన పార్టీ అన్నారు. కార్పొరేట్ సంస్థల నుంచి ఇతర పార్టీల మాదిరిగా ఎన్నికల బాండ్లు సేకరించలేదన్నారు. 2017-21 మధ్యకాలంలో ఒక ప్రైవేటు మైనింగ్ కంపెనీ నుండి విజయన్ కుమార్తెకు చెందిన ఎక్సాలాజిక్ సొల్యూషన్ సంస్థకు అక్రమంగా రూపాయలు 1. 72 కోట్లు నగదు బదిలీ చేశారని అభియోగం చేశారని, ఈ ఆరోపణలను అప్పట్లోనే విజయన్ కుమార్తె వీణా ఖండించారని గుర్తు చేశారు. మొన్నటి ఎన్నికల్లో విజయన్ పై ఆయన కుటుంబ సభ్యులపై విమర్శలు చేస్తూ ప్రచారస్తంగా వాడుకొని ఎన్నికల్లో లబ్ధి పొందాలని గుర్తు చేశారు. ఈ కేసులో విజయన్ కు ఎలాంటి ప్రత్యక్ష, పరోక్ష సంబంధాలు లేవని న్యాయస్థానాలు సైతం తేల్చి చెప్పాయన్నారు. అయినా సిపిఎం శ్రేణులను భయభ్రాంతులకు గురి చేయడమే లక్ష్యంగా తాజాగా ఈ దాడులకు తెగబడ్డారని ఆరోపించారు. ఇదంతా ఒక పథకం ప్రకారం పెద్ద కుట్రకు పాల్పడ్డారన్నారు. రాజకీయ ప్రత్యర్థులను వేటాడేందుకు కేంద్ర ఏజెన్సీలను ఉపయోగించే బిజెపి పాసిస్ట్ పద్ధతిలోకి రాష్ట్రంలోని యూ డి ఎఫ్ ప్రభుత్వం కూడా చేరుతుందన్నారు. బిజెపి,కాంగ్రెస్ మధ్య అపవిత్ర కూటమికి నిదర్శమని ఆరోపించారు.

దేశంలో బిజెపి అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రతిపక్ష నాయకులను, ప్రశ్నించే గొంతులను, తుద ముట్టించేందుకు కేంద్ర దర్యాప్తు సంస్థలను బిజెపి వాడుకుంటూ, దుర్వినియోగం చేస్తుందన్నారు. ఢిల్లీ మాజీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ విషయంలో కూడా ఇలానే జరిగిందన్నారు. ప్రొఫెసర్ సాయిబాబా లాంటి మేధావులను సైతం అకారణంగా సంవత్సరాల తరబడి జైల్లో బంధించిన చరిత్ర బిజెపిదే అన్నారు.


కులాల మధ్య మతాల మధ్య చిచ్చు పెడుతూ రాజకీయ పబ్బం గడుపుతున్న బిజెపి, బలమైన ప్రత్యర్థి పార్టీల నాయకులను టార్గెట్గా చేసి దర్యాప్తు సంస్థలను ఉసిగొలుపుతుందన్నారు.

ప్రత్యర్థి పార్టీల నాయకులుగా ఉన్నప్పుడు వారిపై దర్యాప్తు సంస్థలను ఉసిగొల్పి, దాడులు చేయించి, భయపెట్టి బిజెపిలో చేర్చుకున్న తర్వాత విచారణలు ఆగిపోయాయని గుర్తు చేశారు. పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి సురేందు అధికారి, అధికారి అస్సాం ముఖ్యమంత్రి హేమంత్ శర్మ ఈకోవాకే చెందిన వారన్నారు.అత్యంత అవినీతిపరులు బిజెపి పార్టీలోనే ఉన్నారన్నారు.ఈడీలకు, బేడీలకు, మోడీలకు భయపడే పార్టీ సిపిఎం కాదని, ఉడుత ఊపులకు బెదిరేది లేదని, స్వాతంత్ర పోరాటంలో ఆనాడు బ్రిటిష్ వారిని ఎదిరించిన చరిత్ర కమ్యూనిస్టు నాయకులదన్నారు. ప్రజలను సమీకరించి రాజకీయ, న్యాయపోరాటం చేస్తామన్నారు. ఈ నిరసన కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు గీట్ల ముకుంద రెడ్డి, జి బీమా సాహెబ్, జిల్లా కమిటీ సభ్యులు ఉప్పునూటి శ్రీనివాస్, సుంకర సంపత్, ఎడ్ల రమేష్, జిల్లా నాయకులు తిప్పారపు సురేష్, గజ్జల శ్రీకాంత్, రాయి కంటి శ్రీనివాస్, పుల్లెల మల్లయ్య, మాతంగి శంకర్, రత్నం సురేష్, సందేశ్, రాకేష్, సన్నీ తదితరులు పాల్గొన్నారు.

## తడిసిన ధాన్యాన్ని పూర్తిస్థాయిలో కొనుగోలు చేస్తాం..

అకాల వర్షాలతో తడిసిన ధాన్యాన్ని పూర్తిస్థాయిలో కొనుగోలు చేస్తామని జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్కుమార్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు బుధవారం రాత్రి నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లాల వారీగా ధాన్యం కొనుగోలు పురోగతిపై సమీక్ష నిర్వహించి తగిన ఆదేశాలు జారీ చేశారని పేర్కొన్నారు

గురువారం ఈ మేరకు జిల్లా కలెక్టర్ ఒక ప్రకటన విడుదల చేశారు.రాష్ట్ర ప్రభుత్వం రైతులకు ఎల్లవేళలా అండగా ఉంటుందని, రైతులు ఎలాంటి అధైర్యానికి గురికావద్దని జిల్లా కలెక్టర్ సూచించారు. అకాల వర్షాలతో తడిసిన ధాన్యాన్ని మిల్లర్లు స్వీకరించేలా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.అకాల వర్షాల కారణంగా జిల్లాలో తడిసిన సుమారు 600 మెట్రిక్ టన్నుల వరి ధాన్యాన్ని ఇప్పటివరకు కొనుగోలు చేసి మండలాల వారీగా బాయిల్డ్ రైస్ మిల్లులకు తరలించినట్లు వెల్లడించారు. కరీంనగర్ మండలంలోని పాక్స్ కరీంనగర్ కేంద్రంలో 600 క్వింటాళ్లు, గంగాధర మండలంలోని పాక్స్ గంగాధరలో 1200 క్వింటాళ్లు, లక్ష్మీదేవిపల్లిలో 400 క్వింటాళ్లు, చెర్లపల్లి (ఎన్)లో 400 క్వింటాళ్లు, ర్యాలపల్లిలో 320 క్వింటాళ్లు, కొండయ్యపల్లిలో 200 క్వింటాళ్లు, వెంకటాయిపల్లిలో 160 క్వింటాళ్లు, మంగపేటలో 120 క్వింటాళ్లు, మధురానగర్‌లో 40 క్వింటాళ్లు, నర్సింహులపల్లిలో 240 క్వింటాళ్ల తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేసినట్లు తెలిపారు.అదేవిధంగా చొప్పదండి మండలంలోని పాక్స్ చొప్పదండి కేంద్రంలో 800 క్వింటాళ్లు, రామడుగు మండలంలోని



జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా

తిర్మలాపూర్‌లో 1230 క్వింటాళ్లు, గన్నేరువరం మండలంలో 290 క్వింటాళ్ల తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేసినట్లు వెల్లడించారు. ఇప్పటివరకు జిల్లాలో రెండు లక్షల 67 వేల మెట్రిక్ టన్నుల వరి ధాన్యాన్ని కొనుగోలు చేసినట్లు తెలిపారు. ధాన్యాన్ని విక్రయించిన రైతులకు రూ.488.52 కోట్లను ఇప్పటికే వారి బ్యాంకు ఖాతాల్లో జమ చేశామని వెల్లడించారు. అదేవిధంగా జిల్లాలో ధాన్యం, మొక్కజొన్న కొనుగోలు ప్రక్రియను ప్రభుత్వం నిర్దేశించిన ప్రణాళిక ప్రకారం వేగవంతంగా కొనసాగిస్తున్నట్లు తెలిపారు. మొక్కజొన్న కొనుగోళ్లను మరింత వేగవంతం చేశామని, కొనుగోలు ప్రక్రియ సజావుగా కొనసాగేందుకు జిల్లా యంత్రాంగం అన్ని చర్యలు చేపట్టినట్లు వెల్లడించారు. రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా కొనుగోలు కేంద్రాల్లో అవసరమైన అన్ని ఏర్పాట్లు చేపట్టినట్లు పేర్కొన్నారు. ధాన్యం, మొక్కజొన్న నిల్వ, రవాణా, హమాలీ, ఆన్‌లైన్ నమోదు అంశాల్లో ఎటువంటి ఆటంకాలు రాకుండా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. గన్ని బ్యాగులు, హమాలీలు, లారీల కొరత లేకుండా చర్యలు కొనసాగుతున్నాయని వెల్లడించారు. ఇప్పటికే జిల్లాలో గణనీయ స్థాయిలో కొనుగోళ్లు పూర్తయ్యాయని, మిగిలిన ప్రక్రియను కూడా నిర్దేశిత గడువులో పూర్తి చేయడానికి కార్యాచరణ రూపొందించినట్లు పేర్కొన్నారు. మండల స్థాయి అధికారులు నిరంతరం కొనుగోలు కేంద్రాలను పరిశీలిస్తూ రైతులకు తక్షణ సహాయం అందిస్తున్నారని తెలిపారు. రైతులు తమ పంటను నిర్భయంగా కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని విజ్ఞప్తి చేశారు. అకాల వర్షాల నేపథ్యంలో ప్రభుత్వం రైతులకు పూర్తి సహకారం అందిస్తుందని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు. 115 కేంద్రాల్లో ధాన్యం కొనుగోళ్లు పూర్తి కావడంతో మూసి వేశామని పేర్కొన్నారు. మిగిలిన కేంద్రాల్లోనూ కొనుగోలు మరింత వేగవంతం చేసి త్వరలో పూర్తి చేస్తామని తెలిపారు.

## పెట్రోల్ డీజిల్ రేట్ల పెంపుపై ఉన్న శ్రద్ధ ఉద్యోగాల భర్తీపై కేంద్ర ప్రభుత్వానికి ఎందుకు లేదు.

### . డివైఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షుడు తిరుపతి.



**జనసైన్యం సిటి**

కేంద్ర ప్రభుత్వము రోజువారీగా పెట్రోల్ డీజిల్ నిత్యావసర సరుకుల పై రోజురోజుకు పెంచుతున్న కేంద్ర ప్రభుత్వము గడిచిన 12 సంవత్సరాల కాలంలో ఎన్ని ఉద్యోగాలు భర్త చేశారో శ్వేత పత్రం విడుదల చేయాలని డివైఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షుడు జి తిరుపతి కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఉద్యోగ ఉపాధి లేక యువత ఆర్థికంగా ఇబ్బందుపడుతున్న పరిస్థితుల్లో కేంద్ర ప్రభుత్వం అడ్డు అదుపు లేకుండా నిత్యవసర సరుకులు, పెట్రోల్ డీజిల్ రేట్లు పెంచుతూ ఆర్థిక వనరులను సమకూరుస్తున్న కేంద్ర ప్రభుత్వము. యువతకు ఉద్యోగఉపాధి అవకాశాలు ఎందుకు కల్పించడం లేదని మోడీ ప్రభుత్వాన్ని ఆయన ప్రశ్నించారు. నిరుద్యోగ భారతాన్ని నిర్మూలిస్తాం అర్హులైన ప్రతి నిరుద్యోగ యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించడమే లక్ష్యమని చెప్పి అధికారంలో వచ్చిన మోడీ ప్రభుత్వం నేడు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించడంలో పూర్తిగా విఫలమైందని ఆయన విమర్శించారు. నేడు దేశంలో రోజురోజుకు నిరుద్యోగ శాతం పెరిగి యువత గంజాయి డ్రగ్స్ లకు అలవాటు పడి కుటుంబ పోషణ భారమై ఆర్థికంగా నష్టపోతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. గడిచిన 12 సంవత్సరాల కాలంలో కనీసము లక్ష ఉద్యోగాలు కూడా భర్తీ చేయలేదని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. దేశవ్యాప్తంగా ఇప్పటికే ప్రభుత్వ శాఖలలో ఖాళీగా ఉన్న లక్షల పై చిలుక ఉద్యోగాలను భర్తీ చేయకుండా నేడు దేశంలో ప్రైవేట్ కార్పొరేట్ సంస్థలను కొమ్ముకాస్తున్నారని ఆయన అన్నారు. దేశంలో నిరుద్యోగ యువతపై కేంద్ర ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే కేంద్ర ప్రభుత్వం ఆధీనంలో ఉన్న వివిధ శాఖలో ఖాళీగా ఉన్న పోస్టులను తక్షణమే భర్తీ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. రోజురోజుకు పెంచుతున్న పెట్రోల్ డీజిల్ నిత్యవసర సరుకుల రేట్లను తక్షణమే తగ్గించి సామాన్య ప్రజలపై ఆర్థిక భారం పడకుండా కాపాడాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వానిదే అని ఆయన అన్నారు.

## విధ్వంసకర రాజకీయాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం



**జనసైన్యం సిటి**

బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ ఇటీవల చేసిన వివాదాస్పద మరియు విధ్వంసకర వ్యాఖ్యలపై సర్వత్రా నిరసనలు వ్యక్తమవుతున్నాయి. పార్టీ శ్రేణులను, కార్యకర్తలను ఉద్దేశించి ఆయన చేసిన పిలుపును అక్కన్నపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మరియు హుస్నాబాద్ డివిజన్ రైతు ఆత్మ కమిటీ చైర్మన్ జంగపల్లి ఐలయ్య తీవ్రంగా ఖండించారు.

రైతులు రావడం లేదనే ఫ్రస్ట్రేషనే కారణం

ఈ సందర్భంగా జంగపల్లి ఐలయ్య మాట్లాడుతూ, బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో రాష్ట్రంలో ఎక్కడైనా నిరసనలు లేదా ధర్నాలు చేపడితే ప్రజల నుండి, ముఖ్యంగా రైతాంగం నుండి కనీస మద్దతు లభించడం లేదని ఎద్దేవా చేశారు. వీడియో ఆధారాలను ప్రస్తావిస్తూ–భీమారం మరియు కిష్టంపేట ప్రాంతాలలో జరిగిన ధర్నాల్లో కేవలం నలుగురైదుగురు మాత్రమే రైతులు వచ్చారని, మిగిలిన వారంతా ఆ పార్టీ కార్యకర్తలేనని స్వయంగా బాల్క సుమనే అంగీకరించారని గుర్తుచేశారు. ప్రజలు తమను నమ్మడం లేదనే నిరాశ, నిస్పృహలతోనే బీఆర్ఎస్ నేతలు ఇలాంటి దాడుల సంస్కృతికి తెరలేపుతున్నారని మండిపడ్డారు.

సింగరేణి ఆస్తుల ధ్వంసానికి కుట్ర

"సోషల్ మీడియా ప్రచారాలు, ప్రెస్ మీట్లతో ఏమీ కాదు.. మిలిటెంట్ యాక్షన్ కావాలి" అంటూ బాల్క సుమన్ కార్యకర్తలను రెచ్చగొట్టడం అత్యంత హేయమైన చర్య అని ఐలయ్య గారు అన్నారు. మందమర్రిలో సింగరేణి జీఎం ఆఫీసును తగలబెట్టాలని, హైదరాబాద్‌లోని సింగరేణి భవన్‌ను కాలబెట్టాలని, అలాగే రైల్ రోకోల ముసుగులో రైల్వే లైన్లను ధ్వంసం చేయాలని పిలుపునివ్వడం ఒక బాధ్యతాయుతమైన మాజీ ప్రజాప్రతినిధి లక్షణం కాదని దుయ్యబట్టారు.

"విధ్వంసాలు చేస్తే పైసలు అవే వస్తాయి, భయపడొద్దు అంటూ నేరపూరితమైన ఆలోచనలను కార్యకర్తల్లో నూరిపోయడం తీవ్రమైన నేరం. ఇది రాజకీయ పోరాటం కాదు, ముమ్మాటికీ ఉగ్రవాద తరహా ఆలోచన."

శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే సహించం

తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో ప్రజలు, రైతులు ప్రశాంతంగా ఉన్నారని.. అభివృద్ధిని చూసి ఓర్వలేకనే బీఆర్ఎస్ నేతలు రాష్ట్రంలో శాంతిభద్రతలకు విఘాతం కలిగించడానికి కుట్రలు పన్నుతున్నారని ఆయన ఆరోపించారు. ప్రభుత్వ ఆస్తులను, ముఖ్యంగా తెలంగాణ సిరుల తల్లి అయిన 'సింగరేణి'ని లక్ష్యంగా చేసుకుని దాడులకు ప్లాన్ చేస్తే తెలంగాణ సమాజం చూస్తూ ఊరుకోదని హెచ్చరించారు.

తక్షణమే బాల్క సుమన్ తన వ్యాఖ్యలను వెనక్కి తీసుకుని తెలంగాణ ప్రజలకు, సింగరేణి కార్మికులకు బహిరంగ క్షమాపణ చెప్పాలని జంగపల్లి ఐలయ్య గారు డిమాండ్ చేశారు. శాంతిభద్రతలను అదుపు తప్పించేలా మాట్లాడిన వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు.

## ఘనంగా నందమూరి తారక రామారావు 13వ జయంతి

### బోలుమల్ల సదానందం తెలుగుదేశం పార్టీ కరీంనగర్ పార్లమెంటరీ నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షులు



**జనసైన్యం సిటి**

తెలుగు వారి ఆరాధ్య దైవం, తెలుగు చలనచిత్ర సీమలో ఒక వెలుగు వెలిగిన నటుడు నందమూరి తారక రామారావు . 303 చిత్రాలలో నటించి 16 చిత్రాలకు దర్శకత్వం వహించి 8 చిత్రాలకు నిర్మాతగా వ్యవహరించి రాముడిగా, కృష్ణుడిగా, భీముడిగా,భీష్ముడిగా, శివుడిగా, రావణాసురుడుగా అనేక పాత్రలు చేసినటువంటి ఏకైక నటుడు నందమూరి తారక రామారావు.తెలుగువారి గుండెల్లో, ప్రతి ఇంట్లో ఎన్టీఆర్ చిత్రపటాలు పెట్టుకొని పూజిస్తున్న రోజుల్లో నా తెలుగువారికి ఏదైనా చేయాలని తపనతో తన విలాసవంతమైనటువంటి జీవితాన్ని వదులుకొని తెలుగు ప్రజల కోసం ప్రజలే దేవుళ్ళు సమాజమే దేవాలయం అని తెలుగుదేశం పార్టీ పెట్టి కేవలం 9 నెలల్లో అధికారంలోకి వచ్చినటువంటి మహానేత నందమూరి తారక రామారావు .అధికారంలోకి వచ్చిన తర్వాత అనేక పెను మార్పులకు నాంది పలికినటువంటి నాయకుడు నందమూరి తారక రామారావు . పేదవాడికి కూడు గుడ్డ నీడ ఈ మూడు అంశాలతో బడుగు బలహీన వర్గాల నాయకుడిగా ముద్ర వేసుకున్న నాయకుడు నందమూరి తారక రామారావు . రెండు రూపాయలకు కిలో బియ్యం, మద్యపాన నిషేధం, ప్రతి పేదవాడికి పక్క గృహాలు, వృద్ధులకు పింఛన్లు, దళిత బిడ్డలకు సంక్షేమ హాస్టళ్లు, మహిళలకు ఆస్థిలో సమాన హక్కు జనతా వస్త్రాలు,పటేల్ పట్వారి, జమీందారీ భూస్వాముల దేశముఖ్ ల వ్యవస్థను రద్దుచేసి మండలాలను ఏర్పాటు చేసి ప్రభుత్వాన్ని ప్రజలకు అందుబాటులోకి తెచ్చినటువంటి నాయకుడు, బానిస బతుకులను దూరం చేసి పేదవాడి గుండెలో చిరస్థాయిగా నిలిచినటువంటి నేత జన్మించి నేటికీ నూట మూడు సంవత్సరాలు గడుస్తున్న తరుణంలో ఆ మహానుభావుడికి నా శతకోటి వందనాలు .

## చివరి గింజ వరకూ కొంటాం రైతులు ఆందోళన చెందవద్దు



వరి ధాన్యం చివరి గింజ వరకూ కొంటామని రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి స్పష్టం చేశారు.కరీంనగర్ మండలం నగునూర్ వద్ద కొనుగోలు కేంద్రాన్ని సందర్శించి రైతులతో మాట్లాడి అక్కడినుండే అధికారులతో మాట్లాడి ప్రత్యేక గోదాంలను కేటాయించే విధంగా సూచనలు ఇచ్చారు. ఈ సందర్భంగా రైతులతో నరేందర్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రైతు పక్షపాతి అని ఎవ్వరూ ఆందోళన చెందవద్దని చివరి గింజవరకూ కొనుగోలు చేస్తామని వారంలోగా సెంటర్ ఎత్తి వేస్తామని అకాల వర్షాలు పడ్డా రైతులు ఆందోళన చెందవద్దని భరోసా కల్పించారు.వాహనాల కొరత, హమాలీల కొరత వల్ల అక్కడక్కడ కొంత ఇబ్బంది ఏర్పడిందని అయినప్పటికీ రైతుకు ఎటువంటి నష్టం కలుగనీయమని నరేందర్ రెడ్డి అన్నారు.సుడా చైర్మన్ వెంట పెంచాల లక్ష్మణ్ రావు,ఉప సర్పంచ్ హన్మంత రావు,సెంటర్ ఇంచార్జి అజయ్,అశోక్ రెడ్డి,కృష్ణా రెడ్డి,సాయిల్ల రాజు,శేఖర్ తదితరులు ఉన్నారు.

## జూన్ 6 వరకు ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియ కొనసాగుతుంది

**జనసైన్యం సిటి**



మంచిర్యాల జిల్లా చెన్నూరు మండలం బావురావుపేట ఐకెపి కొనుగోలు కేంద్రాన్ని సందర్శించిన కార్మిక మైనింగ్ శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి.బాల్క సుమన్ వ్యాఖ్యలను ఖండించిన కార్మిక మైనింగ్ శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి.

వివేక్ కామెంట్స్..

చివరి గింజ వరకు ధాన్యం కొనుగోళ్ళు చేస్తాం.ఈ సారి పంట దిగుబడి ఎక్కువ వచ్చింది.గత ఏడాది లక్ష పది వేల మెట్రిక్ టన్నుల కొనుగోళ్లు జరిపితే ఈ ఏడాది లక్ష 70 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరించడం జరుగుతుంది.జూన్ 6 వరకు ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియ కొనసాగుతుంది.పెద్దపల్లి లో మూడు గోడన్స్ అలాట్ మెంట్ చేయడం జరిగింది.హామలిల కొరత తో కొంచెం ఆలస్యం జరిగింది.సింగరేణి సంస్థ ను 40 లారీలు కావాలని అదే విధంగా మైనింగ్ శాఖ లో 45 లారీలను కేటాయించడం జరిగింది.మొత్తం 85 లారీలతో త్వరలోనే రైతుల నుండి చివరి గింజ వరకు కొని మిల్లులకు తరలిస్తాం.కొనుగోళ్ల ప్రక్రియ సజావుగా జరుగుతుంటే బిఆర్ఎస్ నాయకులు రైతులను రెచ్చగొడుతున్నారు.పార్టీలకు అతీతంగా రైతులకు భరోసా కల్పించకుండా ఆందోళనలు చేసేలా రెచ్చగొడుతున్నారు.బాల్క సుమన్ ను ప్రజలు ఒడగొట్టారు ఆ ఫ్రస్టేషన్ లో విధ్వంసం సృష్టించాలని చూస్తున్నారు.బీ ఆర్ ఎస్ నాయకులు ఎక్కడ ధర్నాలు చేస్తున్న రైతులు రావట్లేదని బాల్క సుమన్ అన్నాడు.లక్ష కోట్ల ప్రాజెక్టు అని కాళేశ్వరం ప్రాజెక్టు కట్టి కమీషన్లు తీసుకున్నారు..కానీ రైతాంగానికి ఒక్క చుక్క నీరు అందలేదు.కాళేశ్వరం బ్యాక్ వాటర్ తో నష్టపోయిన రైతులకు నేను నష్ట పరిహారం అందించాను.గత బీ ఆర్ ఎస్ హయాంలో మిల్లుల ముందు వందల లారీలు నిలిచిపోయేవి ఇప్పుడు అలా ఏం లేదు.

కేటీఆర్ పై మండిపడ్డ మంత్రి వివేక్

చట్టాన్ని చేతుల్లో తీసుకొని షో చేయాలని బాల్క సుమన్ చూస్తున్నాడు.సింగరేణి భవన్ నీ కాల్చాలి, రైలు పట్టాలు కోయాలి అని చట్టాన్ని అతిక్రమించి మాట్లాడుతున్నారు. బాల్క సుమన్ స్వతహాగా ఒప్పుకున్నాడు ధర్నాలకు రైతులు వస్తలేరు అని కావాలనే కార్యకర్తలను రెచ్చగొట్టి ఇక్కడ ఆందోళనలు చేయడానికి ప్రయత్నం చేస్తున్నాడు.ప్రభుత్వ ఆస్తులు ధ్వంసం చేస్తే సహించేది లేదు చట్టపరమైన చర్యలు తప్పవు.గత ఎన్నికల్లో 100 కేసులు 100 కోట్లు ఖర్చు చేశాడు.అన్ని డబ్బులు బాల్క సుమన్ కి ఎక్కడివి.బాల్క సుమన్ చేసిన చట్ట వ్యతిరేఖ వ్యాఖ్యలకు కేటీఆర్ సమాధానం చెప్పాలి.చట్టప్రకారం చేయాలి అని స్టేట్మెంట్ లు ఇచే కేటీఆర్ బాల్క సుమన్ వ్యాఖ్యలకు సమాధానం చెప్పాలి.బాల్కా సుమన్ అరెస్ట్ అయితే జైలుకు వెళ్లి పరామర్శించిన కేటీఆర్...బాల్క సుమన్ చట్ట వ్యతిరేక వ్యాఖ్యలు చేస్తే ఎందుకు స్పందించడం లేదు.అంటే బాల్క సుమన్ వాక్యాలను కేటీఆర్ సమర్థిస్తున్నాడా? ప్రజలందరూ గమనిస్తున్నారు.. రాజకీయాల్లో ఎప్పుడూ పలువురికి ఆదర్శంగా నిలవాలి తప్ప రెచ్చగొట్టి విధ్వంసాలకి గురిచేసి ప్రజలకు,నాయకుల ను తప్పు తోవ పట్టించొద్దు.


## కందికట్కూర్ గ్రామ లో శ్రీ రేణుక ఎల్లమ్మ జాతరలో పాల్గొన్న రసమయి బాలకిషన్



**జనసైన్యం సిటి**

కందికట్కూర్ గ్రామ లో శ్రీ రేణుక ఎల్లమ్మ జాతరలో భాగంగా మానకొండూరు మాజీ శాసన సభ్యులు శ్రీ రసమయి బాలకిషన్ శ్రీ రేణుక ఎల్లమ్మ అమ్మవారినీ. దర్శించుకున్నరు. ఆలయ కమిటీ వారికి శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా జడ్పీ వైస్ ఛైర్మన్ సిద్ధం వేణు, దీ=ూ పార్టీ మండల అధ్యక్షుడు పల్లె నరసింహారెడ్డి, సెస్ డైరెక్టర్ మల్లుగారీ రవీందర్ రెడ్డి, ూవీజ మాజీ చైర్మన్ చింతపెలి వేణు రావు, సర్పంచ్ మోహన్ రావు, ఉప సర్పంచ్ దోమటి అజయ్,చెరుకుపల్లి రాజిరెడ్డి,ఉడుతల వెంకన్న, తూటీ టిపర్శరములు గొట్టిపర్తి పర్శరామ్,బి.విప్లవ్.గుండెటీ ప్రశాంత్. శశి.స్వామి. శ్రీనివాస్.పరిశరములు. శేఖర్. ప్రశాంత్.మధు.BRS గ్రామ శాఖ అధ్యక్షులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సమ్మర్ క్యాంప్ అడ్మిషన్లు ప్రారంభం



ఇప్పుడే నమోదు చేసుకోండి.. మీ బ్యాడ్మింటన్ ప్రతిభను వెలికితీయండి!

92469 66660

**కోర్స్ వివరాలు:**
- కాలం : 3 నెలలు (వేసవి ప్రత్యేక శిక్షణ)
- శిక్షణ అనంతరం బ్యాడ్మింటన్ టోర్నమెంట్
- గెలుపొందిన వారికి బహుమతులు & సర్టిఫికెట్లు

**ప్రత్యేకతలు :**
- ఆధునిక వసతులతో విశాలమైన ఇండోర్ స్టేడియం
- అనుభవం గల ప్రొఫెషనల్ కోచ్‌ల ద్వారా శిక్షణ
- బాలురు & బాలికలకు ప్రత్యేక బ్యాడ్మింటన్ శిక్షణ

**టైమింగ్స్:**
ఉదయం 5:00 నుంచి రాత్రి 10:00 వరకు

**కోర్ట్ బుకింగ్:**
ఒక్క గంటకు ₹300/(ఒక కోర్టు)



**ప్రత్యేక రాయితీలు:**
- ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు 50% ఫీజు రాయితీ
- గృహిణులకు 10% రాయితీ
- సీనియర్ సిటిజెన్లకు 10% రాయితీ
- ముందస్తు అడ్మిషన్ తీసుకున్న వారికి ప్రాధాన్యత

మాస్టర్స్ బ్యాడ్మింటన్ అకాడమీ క్రీడాకారులకు సర్టిఫికేట్లు, బహుమతులు అందజేస్తున్న కేంద్ర మంత్రివర్యులు బండి సంజయ్ కుమార్ గారు





MASTERS BADMINTON ACADEMY KARIMNAGAR
Dr.B.R.AMBEDKAR INDOOR STADIUM
Regd.No. (934/2024)


## ఆశా వర్కర్లకు ప్రతి నెల 1వ తేదీన పారితోషికాలు వచ్చే విధంగా చూడాలి

జనసైన్యం సిటి



ఆశా వర్కర్లకు ప్రతి నెల 1వ తేదీన పారితోషికాలు వచ్చే విధంగా చూడాలని, రూ.18,000/-ల ఫిక్సిడ్ వేతనం,ఇతర సమస్యలు పరిష్కరించాలని మంత్రి పొన్నం ప్రభాకర్ కార్యాలయంలో వినతిపత్రం కరీంనగర్లోని కార్యాలయంలో అందచేశారు.

CITU జిల్లా కార్యదర్శి గీట్ల ముకుంద రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో సుమారు 28 వేల మంది ఆశా వర్కర్లు గత 20 సంవత్సరాల నుండి పేద ప్రజలకు ఆరోగ్య సేవలందిస్తున్నారు. వీరంతా మహిళలు, బడుగు, బలహీన వర్గాలకు చెందిన వారే అత్యధికులున్నారు. నేటికి వీరికి ఎలాంటి చట్టబద్ధ సౌకర్యాలు లేక అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కనీసం గ్యారెంటీ ఫిక్సిడ్ వేతనం కూడా ఇప్పటివరకు ప్రభుత్వం నిర్ణయం చేయలేదు. ఆశా వర్కర్ల సమస్యల పరిష్కారం కోసం 2023 సెప్టెంబర్ 25 నుండి అక్టోబర్ 9 వరకు 15 రోజులు రాష్ట్ర వ్యాప్తంగా ఆశా వర్కర్లు నిరవధిక సమ్మె చేశారు. ఈ సందర్భంగా గత ప్రభుత్వం అనేక హామీలు ఇచ్చింది. అనంతరం వచ్చిన అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా ప్రస్తుత కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో ఆశా వర్కర్లకు వేతనాలు పెంచుతామని, ఉద్యోగ భద్రత కల్పిస్తామని తెలియజేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు దాటింది. ఈ కాలంలో కూడా రాష్ట్ర ప్రభుత్వం అనేక హామీలు ఇచ్చింది. అయినా నేటికి వేతనాలు పెంచలేదు. 50 లక్షల ఇన్సూరెన్స్, 50వేల మట్టి ఖర్చులు, రిటైర్మెంట్ బెనిఫిట్స్ తదితర హామీలు ఇచ్చినా, ఇంకా అమలు చేయటం లేదు. పి.ఆర్.సి. ఎరియర్స్, లెప్రసీ, వల్సాపోలియో, ఎలక్షన్ డ్యూటీ డబ్బులు సంవత్సరాల తరబడి పెండింగ్లో ఉన్నాయి. కావున పై సమస్యలు పరిశీలించి, ఈ క్రింది డిమాండ్స్ను పరిష్కరించాలని కోరుతున్నాము.

ప్రతి నెల 1వ తేదీన ఆశా వర్కర్లకు పారితోషికాలు చెల్లించాలి.ఆశా వర్కర్లకు రూ.18,000/-ల ఫిక్సిడ్ వేతనం నిర్ణయించాలి.ఆశాలకు కేంద్ర ప్రభుత్వం పెంచిన రూ.1500/-ల పారితోషికాలను వెంటనే అమలు చేయాలి.2021 జూలై నుండి డిసెంబర్ వరకు 6 నెలల పి.ఆర్.సి. ఎరియర్స్ వెంటనే చెల్లించాలి. 2022 నుండి 2025 వరకు నాలుగు సంవత్సరాల లెప్రసీ సర్వే, పల్స్ పోలియో. ఎలక్షన్ డ్యూటీ పెండింగ్ డబ్బులు చెల్లించాలి. ఎగ్జామ్ డ్యూటీలకు అదనపు పారితోషికాన్ని ప్రభుత్వం నిర్ణయించాలి.గతంలో ఇచ్చిన హామీ ప్రకారం 50 లక్షల ఇన్సూరెన్స్, 50వేల మట్టి ఖర్చులకు వెంటనే జి.ఓ. లు ఇవ్వాలి.పి.ఎఫ్.. ఇ.ఎస్.ఐ., సౌకర్యం, ఉద్యోగ భద్రత కల్పించాలి.ఎ.ఎన్.ఎం.జి.ఎన్.ఎం. ట్రైనింగ్ పూర్తి చేసిన ఆశా వర్కర్లకు ప్రమోషన్ సౌకర్యం వెంటనే నిర్ణయించాలి. గతంలో ఇచ్చిన హామీ ప్రకారం ప్రతి ఆదివారం మరియు పండుగలకు సెలవులు నిర్ణయిస్తూ ఉత్తర్వులు జారీ చేయాలి. గతంలో ఇచ్చిన హామీ ప్రకారం ఎ. ఎస్.సి., పి.ఎస్.సి. తదితర టార్గెట్స్‌ న్ను రద్దు చేస్తూ సర్క్యులర్ జారీ చేయాలి.రిటైర్మెంట్ బెనిఫిట్స్ రూ.5 లక్షలు చెల్లించాలి. ఇస్తున్న పారితోషికాల్లో సగం పెన్షన్ నిర్ణయించాలి.సంవత్సరానికి 20 రోజులు వేతనంతో కూడిన క్యాజువల్ సెలవులు, 6 నెలలు వేతనంతో కూడిన మెడికల్ సెలవులివ్వాలి..గతంలో ఇచ్చిన హామీ ప్రకారం ఆశాలకు ప్రసూతి సెలవులు కల్పిస్తూ వెంటనే ఉత్తర్వులు జారీ చేయాలి.ఆశాలతో చీజణ ఆన్లైన్ పని చేయించకూడదు. స్పూటమ్ డబ్బాలు మోయించకూడదు.పూనమ్ క్లాత్ తో కూడిన క్వాలిటీ యూనిఫాం సప్లై చేయాలి.ఆశాలు చేస్తున్న పారితోషికం లేని పనులన్నింటిని గుర్తించాలి. ప్రభుత్వ అన్ని ఆస్పత్రుల్లో ఆశాలకు ప్రత్యేకంగా రెస్టు రూమ్లు ఏర్పాటు చేయాలి.ఆశాలకు పనిభారం తగ్గించాలి. పారితోషికం లేని పనులు చేయించకూడదు.ఆశాలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలన్నింటిని అమలు చేయాలి. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు ఎడ్ల రమేష్, ఆశ వర్కర్స్ యూనియన్ నాయకులు ప్రియాంక, అంజలి, కల్పన, లక్ష్మి, మంజుల, శ్వేత, సుగుణ,సరోజినా తదితరులు పాల్గొన్నారు.

## నగరపాలక సంస్థ జవాన్‌కు రూ. 25 వేల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు పంపిణీ.



జనసైన్యం సిటి

కరీంనగర్ నగరపాలక సంస్థలో విధులు నిర్వహిస్తున్న జవాన్ కమల్ కు ప్రభుత్వం ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కును మంజూరు చేసింది. ఇందులో భాగంగా బుధవారం రోజు కాంగ్రెస్ పార్టీ నగర అధ్యక్షులు,26 వ డివిజన్ కార్పొరేటర్ వైద్యుల అంజన్ కుమార్ హౌట్ సోర్సింగ్ పారిశుధ్య జవాన్ కమల్ కు తన చేతుల మీదుగా 25 వేల రూపాయిల ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కును అందజేశారు. ఈ సందర్బంగా వైద్యుల అంజన్ కుమార్ మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న ముఖ్యమంత్రి సహాయ నిధి ఆర్థిక సాయం పేద ప్రజలకు అండగా నిలుస్తుందని తెలిపారు. ఆర్థికంగా వెనుకబడిన వర్గాలకు, అనారోగ్యంతో బాధపడుతున్న పేద ప్రజలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ఎంతో మేలు చేకూరుస్తోందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సంక్షేమానికి పెద్దపీట వేస్తోందని, అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సహాయం అందుతుందని పేర్కొన్నారు. కార్పొరేషన్ సిబ్బంది క్షేమ సమాచారాలను తెలుసుకుంటూ, వారికి అవసరమైన సమయంలో ఇలాంటి సహాయం అందడం సంతోషకరమని కార్పొరేటర్ అంజన్ కుమార్ తెలిపారు. కష్ట కాలంలో సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా ఆర్థిక సాయం పొందిన పేద ప్రజలు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో నగరపాలక సంస్థ జుఇ.కార్పొరేటర్లు, చాడగొండ బుచ్చిరెడ్డి, సరిళ్ల ప్రసాద్ పాల్గొన్నారు.




# పర్వతారోహకుల ఆకర్షణీయ గమ్యస్థానం మౌంట్ ఎవరెస్ట్

## (29 మే "అంతర్జాతీయ ఎవరెస్ట్ దినోత్సవం" సందర్భంగా)

డాక్టర్ బుర్ర మధుసూదన్ రెడ్డి

1953, 29 మే రోజున న్యూజిలాండ్‌కు చెందిన సర్ ఎడ్మండ్ హిల్లరీతో పాటు నేపాల్‌కు చెందిన టెన్సింగ్ నార్గే తొలిసారి మౌంట్ ఎవరెస్ట్ పర్వతాన్ని విజయవంతంగా అధిరోహించిన శుభ సందర్భానికి జ్ఞాపకంగా ప్రతి ఏటా 29 మే రోజున ట్రెక్కర్లు, క్లైంబర్స్, పర్వతారోహకులు, సాహస ప్రియుల సమూహాలు "అంతర్జాతీయ ఎవరెస్ట్ దినోత్సవాన్ని (ఇంటర్నేషనల్ ఎవరెస్ట్ డే)" పాటించడం ఆనవాయితీగా మారింది. మానవ సాహస క్రీడాస్ఫూర్తి, సహనం, ధైర్యసాహసాలకు ప్రతీకగా ఈ వేడుకలు ఘనంగా నిర్వహిస్తున్నారు. ప్రపంచంలోనే అత్యంత ఎత్తైన ఎవరెస్ట్ శిఖరాగ్రాన్ని ముద్దాడడానికి, ఆ శిఖరాన్ని జయించడానికి చూపిన అకుంఠిత సంకల్పానికి నివాళులు అర్పించడం కూడా జరుగుతున్నది. ఎత్తైన పర్వత శిఖరంగా మానవ ఊహలను ఉత్తేజపరుస్తున్నది. అన్వేషణ తపనకు ఆజ్యం పోస్తున్నది. సాహస స్ఫూర్తికి ప్రతీకగా నిలుస్తున్నది. అంతర్జాతీయ ఎవరెస్ట్ దినోత్సవం-2026 ఇతివృత్తంగా "సుస్థిర భవిష్యత్తుకు హిమాలయ ప్రాంత ఆరోగ్య ఆవిష్కరణ" అనబడే అమశాన్ని తీసుతున్నారు.

**ధైర్యసాహసాలకు ప్రతీకగా నిలుస్తున్న హిల్లరీ, టెన్సింగ్ ద్వయం :**

1856లో భారత సర్వే విభాగం దీని ఎత్తును నిర్ధారించింది. భారత మాజీ సర్వేయర్ జనరల్ అయిన సర్ జార్జ్ ఎవరెస్టు గౌరవార్థం 1965లో ఈ శిఖరానికి మౌంట్ ఎవరెస్ట్ అని నా కరణం చేశారు. 8,848 మీటర్లు లేదా 29,029 అడుగుల ఎత్తైన మౌంట్ ఎవరెస్ట్‌ను అధిరోహించడానికి చైనా వైపు నుంచి అనేకులు విఫలయత్నాలు చేశారు. చివరికి నేపాల్ వైపు నుంచి ఎడ్మండ్, టెన్సింగ్ ద్వయం ప్రయత్నించి ఎవరెస్ట్ శిఖరాగ్రాన్ని ఆలింగనం చేసుకున్న విజేతలుగా పర్వతారోహణ చరిత్రలో నిలిచిపోయారు. సర్ ఎడ్మండ్ హిల్లరీ మరణానంతరం 2008లో నేపాల్ ప్రభుత్వం 29 మే రోజు "అంతర్జాతీయ ఎవరెస్ట్ దినోత్సవం" జరుపుకోవాలని నిర్ణయం తీసుకొని ఆచరణలో పెట్టింది. ఈ జంట విజయ గాథను ప్రేరణగా తీసుకొని లెక్కలేనంత మంది సాహసికులకు, పర్వతారోహకులకు స్ఫూర్తిగా నిలవడం నేటికీ చూస్తున్నాం టెన్సింగ్ నార్గే 09 మే 1986న తుది శ్వాస విడిచారు. హిల్లరీ దూరదృష్టితో షెర్పా ప్రజల అవసరాలకు అనుగుణంగా హిమాలయన్ ట్రస్ట్ ఏర్పాటు చేసి పాఠశాలలు,





ఆసుపత్రులు, మౌళిక సదుపాయాల కల్పన లాంటి పలు సేవా కార్యక్రమాలను నిర్వహించి నేపాల్ ప్రజల అపార గౌరవాన్ని పొందారు. నార్గే కృషితో భారత్‌లో హిమాలయన్ మౌంటెనీరింగ్ ఇనిస్టిట్యూట్‌ను స్థాపించి ఔత్సాహిక పర్వతారోహకులకు శిక్షణ ఇవ్వడం ప్రారంభించారు. 1978లో టెన్సింగ్ ఒక ట్రెక్కింగ్ సాధన సంస్థను కూడా ఏర్పాటు చేశారు.

టెన్సింగ్ నార్గే వారసత్వం కేవలం ఎవరెస్ట్ శిఖర అధిరోహనకు మాత్రమే పరిమితం కాకుండా నేపాలీ ప్రజలకు అత్యుత్తమ నడలేవలను అందిస్తూ మార్గదర్శకంగా నిలిచారు. ఎడ్మండ్, టెన్సింగ్ ద్వయం చూపిన తెగువ, ధైర్యసాహసాలు నేటి యువతకు ప్రేరణగా నిలవాలని, పర్వతారోహణ సాహస క్రీడలో అధిక సంఖ్యలో యువత ముందుకు రావాలని కోరుకుందాం. ఆ అపూర్వ, అసాధారణ జంటకు హృదయపూర్వక నివాళులు అర్పిద్దాం. భూగోళ శాస్త్ర అన్వేషణ రంగంలో ఒక ముఖ్యమైన మైలురాయిగా నిలిచిన మౌంట్ ఎవరెస్ట్ పర్వతం మహాలంగూర్ హిమల్ ఉపశ్రేణిలో నేపాల్, చైనాలోని టిబెట్ అటానమస్ ప్రాంత సరిహద్దులకు విస్తరించింది. ప్రతి ఏటా వేలాది పర్యతారోహకులను ఆకర్షిస్తున్న మౌంట్ ఎవరెస్ట్ ఒక ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తూ ఆకర్షణీయ గమ్యస్థానంగా సగర్వంగా, సమోన్నతంగా నిలబడి ఉన్నది.

# కరీంనగర్ జిల్లా ప్రజలకు శుభవార్త




బ్యాడ్మింటన్ . టేబుల్ టెన్నిస్ .చెస్ .క్యారం బోర్డు రంగంలో ఆసక్తిగలవారికి గంటకు 300 రూపాయల చొప్పున కోర్టును, బ్యాడ్మింటన్, టేబుల్ టెన్నిస్ .చెస్ .క్యారం బోర్డు ఆటకు ఇవ్వబడును. ముందస్తు బుకింగ్ చేసుకున్న వారికి ఇవ్వబడును

బుకింగ్ చేసుకోవాల్సిన ఫోన్ నెంబర్

9246966660



## ఆట వేళలు

ఉదయం 5 గంటల నుంచి రాత్రి 10 గంటల వరకు






మన కరీంనగర్ జిల్లా కేంద్రంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఇండోర్ స్టేడియంలో క్రీడాకారుల కోసం ప్రత్యేకంగా బ్యాడ్మింటన్. టేబుల్ టెన్నిస్ .క్యారం బోర్డు. చెస్. వంటి క్రీడలను ఇప్పుడు మన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఇండోర్ స్టేడియంలో శిక్షణ ఇవ్వబడును. నిపుణులైన కోచులచే బ్యాడ్మింటన్. టేబుల్ టెన్నిస్ .చెస్ .క్యారం బోర్డు వంటి క్రీడలలో శిక్షణ ఇవ్వబడును.కరీంనగర్ జిల్లా లోని విద్యార్థినీ విద్యార్థులను మంచి క్రీడాకారులుగా తీర్చిదిద్దేందుకు నిపుణులైన కోచునులచే శిక్షణ ఇవ్వబడును.

ఆట వేళలు

ఉదయం 5 గంటల నుంచి రాత్రి 10 గంటల వరకు

ఇండోర్ స్టేడియం క్రీడాకారుల కోసం తెరిచి ఉంచబడును. కావున ఆసక్తిగల క్రీడాకారులు విద్యార్థిని విద్యార్థులు శిక్షణ కోసం మరియు ఆట ఆడుకునే అందుకోసం సంప్రదించవలసిన ఫోన్ నెంబర్.9246966660








జనచిత్రం



రజిని శ్రవణ్ దంపతులకు పెళ్లిరోజు శుభాకాంక్షలు



దేవాన్ష్ కు జన్మదిన శుభాకాంక్షలు



లక్ష్మీ రాజం దంపతులకు పెళ్లిరోజు శుభాకాంక్షలు

# ఫ్యామిలీ డిక్లరేషన్‌లో ఎవరి పేర్లు రాయాలి?

**జనసైన్యం సిటి**

రాష్ట్రంలో ఉద్యోగ, ఉపాధ్యాయ, అధికారుల సర్వీస్ రిజిస్టర్ల డిజిటలైజేషన్ ప్రక్రియ శరవేగంగా సాగుతోంది. ఈ నేపథ్యంలో గతంలో 'ఫ్యామిలీ మెంబర్స్ డిక్లరేషన్' ఇవ్వని వారంతా ఇప్పుడా డిక్లరేషన్ సమర్పించే పనిలో పడ్డారు. వాస్తవానికి ఉద్యోగంలో చేరిన కొత్తలోనే ఇవ్వాల్సిన ఈ డిక్లరేషన్‌ను.. ప్రస్తుత డిజిటలైజేషన్ అవసరాల దృష్ట్యా ఉద్యోగులందరూ హడావుడిగా ఇస్తున్నారు. అయితే, ఈ డిక్లరేషన్ ఫారంలో ఎవరెవరి పేర్లు నమోదు చేయాలనే అంశంపై ఉద్యోగ ఉపాధ్యాయుల్లో పెద్ద ఎత్తున సందేహాలు వ్యక్తమవుతున్నాయి. దీనిపై పూర్తి స్పష్టత కోసం ఈ విశ్లేషణ.

### ఎవరెవరి పేర్లు రాయాలి?

ఫ్యామిలీ డిక్లరేషన్ ఇచ్చేటప్పుడు కుటుంబంలోని సభ్యులందరి పేర్లను తప్పకుండా నమోదు చేయాలి. పెళ్లయి, భర్తతో కాపురం ఉంటున్న కుమార్తెల పేర్లను కూడా ఇందులో విధిగా రాయాలి. 25 ఏళ్లు దాటి, సొంతంగా ఉద్యోగం/వ్యాపారం చేసుకుంటున్న కొడుకుల పేర్లను సైతం నమోదు చేయాలి. రిటైరై సొంతంగా సర్వీస్ లేదా ఫ్యామిలీ పెన్షన్ పొందుతున్న అమ్మానాన్నల పేర్లను కూడా డిక్లరేషన్‌లో చేర్చాల్సిందే. మనం వివిధ అవసరాల కోసం తహసీల్దార్ కార్యాలయంలో 'ఫ్యామిలీ మెంబర్స్ సర్టిఫికెట్' కోసం దరఖాస్తు చేసినప్పుడు కుటుంబ సభ్యులందరి పేర్లు ఎలా రాస్తామో.. ఇక్కడ కూడా అదే పద్ధతిని పాటించాలి. ఏ ఒక్కరి పేరూ వదలకుండా అందరి పేర్లు రాయాల్సిందే. చాలా మంది ఉద్యోగులు హెల్త్ కార్డుల (ఈహెచ్ఎస్) డేటాకు, ఈ ఫ్యామిలీ డిక్లరేషన్‌కు ముడిపెడుతూ గందరగోళానికి గురవుతున్నారు. అయితే, ఈ రెండింటికి ఎలాంటి సంబంధం లేదు. ఈహెచ్ఎస్ ఫామ్ నింపేటప్పుడు కేవలం ఉద్యోగిపై పూర్తిగా ఆధారపడిన కుటుంబ సభ్యుల పేర్లు మాత్రమే రాయాలి. కానీ, ఈ 'ఫ్యామిలీ మెంబర్స్ డిక్లరేషన్'లో మాత్రం ఆధారపడి ఉన్నా లేకపోయినా.. చట్టబద్ధమైన కుటుంబ సభ్యులందరి పేర్లూ రాయాల్సి ఉంటుంది.

### ఇది నిర్బంధమా? ఇప్పుడే ఇవ్వాలా?

ఫ్యామిలీ మెంబర్స్ డిక్లరేషన్ ఇవ్వడం అనేది నిర్బంధమేమీ కాదు. ఇప్పుడే ఇవ్వాలనే కఠినమైన నిబంధన కూడా లేదు. కానీ, భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ఇప్పుడే ఇవ్వడం ఎంతో ఉత్తమం.

### భవిష్యత్తులో దేనికి ఉపయోగపడుతుంది?

భవిష్యత్తులో ఫ్యామిలీ పెన్షన్ మంజూరు ప్రక్రియకు ఇది కీలక ఆధారం. ఎల్టీసీ సదుపాయం కల్పించినప్పుడు దానిని వినియోగించుకోవడానికి ఉపయోగపడుతుంది. మెడికల్ రీఇంబర్స్‌మెంట్ క్లెయిమ్ చేసుకోవడానికి ఇది అత్యంత ప్రాధాన్యం కలిగినది. భవిష్యత్తులో ఎదురయ్యే కొన్ని ప్రత్యేక పరిస్థితుల్లో ఈ డిక్లరేషన్ ఉద్యోగుల కుటుంబాలకు శ్రీరామరక్షగా మారుతుంది. కాబట్టి ఎలాంటి సందేహాలు పెట్టుకోకుండా సర్వీస్ రిజిస్టర్ల డిజిటలైజేషన్ ప్రక్రియలో భాగంగా అందరూ ఫ్యామిలీ డిక్లరేషన్ సమర్పించాలి.

కొంత మంది డిక్లరేషన్ ఫామ్ లో »»The above all family members are fully and wholly dependent on the above employee and also there are no other source of income as per self declaration." అని పేర్కొంటున్నారు. అలా పేర్కోవాల్సిన అవసరం లేదు. పైగా, ఇణాలు దీనిపై అభ్యంతరం వ్యక్తం చేయవచ్చు. సదరు ఫామ్ ని తిరస్కరించవచ్చు కూడా!



మానేటి ప్రతాపరెడ్డి.

# మానుకోట ప్రతిఘటన భావితరాలకు స్ఫూర్తిదాయకం

**జనసైన్యం సిటి**




శంతన్ రామరాజు

మానుకోట ప్రతిఘటన భావితరాలకు స్ఫూర్తిదాయకమని తెలంగాణ ఉద్యమ నేత శంతన్ రామరాజు అన్నాడు. మానుకోట ఘటన జరిగి పదహారేండ్లు అయిన సందర్భంగా స్థానిక రైల్వేస్టేషన్లో మానుకోట రాళ్లను ప్రదర్శిస్తూ నాటి ఘటనను స్మరించుకున్నాడు. ఈసందర్భంగా శంతన్ రామరాజు మాట్లాడుతూ మలిదశ తెలంగాణ ఉద్యమానికి ఊపిరులూదిన నాటి ఘటన ప్రపంచ ఉద్యమాల చరిత్రలో మైలురాయి వంటిదన్నారు. ఓదార్పు యాత్ర ముసుగులో తెలంగాణ తల్లి గుండెల మీద నడవాలనుకున్న వైఎస్. జగన్మోహన్ రెడ్డికి మానుకోట రాళ్లు గుణపాఠం నేర్పాయన్నారు. ఊరూ, వాడా ఉప్పెనై ఉవ్వెత్తున ఎగసిన ఉద్యమ కెరటాలు రక్తపు ముగ్గులు పోసి సీమాంధ్ర పెత్తందారీ రుబాబును తరిమికొట్టారన్నాడు. తెలంగాణ ఉద్యమ చరిత్రంతా ఓ ఎత్తైతే... మహిమగల మానుకోట రాళ్ళ ప్రతిఘటన మరో ఎత్తని అన్నాడు. అయితే నాటి ఘటన స్ఫూర్తిగా సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో ఉద్యమకారులకు తీవ్ర అన్యాయం జరిగిందన్నాడు. తెలంగాణ ఉద్యమాన్ని అణచివేసినోళ్లు, ఉద్యమకారుల ఈపులు ఇమానం మోత మోగించినోళ్లు పదవులు అనుభవిస్తుంటే నాలాంటి ఎందరో ఉద్యమకారులు కోర్టుల చుట్టూ తిరిగామని ఆవేదన వ్యక్తంచేశాడు.

ఉద్యమకారులను గుర్తించి తగిన న్యాయం చేస్తామంటూ కాంగ్రెస్ పార్టీ తన ఎన్నికల మ్యానిఫెస్టోలో పెట్టడం సంతోషకరమన్నాడు. అయినా కూడా ఇచ్చిన హామీల అమలులో తీవ్ర జాప్యం జరుగుతోందని అన్నాడు. గుంజె హన్మంతు, బాధరబోయిన రాఘవులు, తూము వెంకన్న, భూక్య సత్యనారాయణ, ముత్తుదొర లాంటి ఎందరో ఉద్యమకారులు ప్రభుత్వం నుండి ఎలాంటి గుర్తింపు, సహాయం లేకుండానే అసువులు బాస్తున్నారని బాధను వ్యక్తపరిచాడు. రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఉద్యమకారుల గుర్తింపు కమిటీ త్వరగా పనులు పూర్తి చేయాలని విజ్ఞప్తి చేశాడు. ప్రతి ఉద్యమకారునికి 250గజాల జాగకు తోడు ప్రతి నెలా గౌరవ భృతి ఏర్పాటు చేయాలన్నాడు. ఉద్యమకారులకు కాంగ్రెస్ పార్టీమీద పూర్తిస్థాయిలో విశ్వాసం ఉందన్నాడు. అదేవిధంగా మానుకోట కేంద్రంగా సాగిన ఉద్యమం రాష్ట్ర సాధనలో ముఖ్యభూమిక పోషించిన దరిమిలా ఉద్యమకారుల కమిటీలో మానుకోటకు కూడా స్థానం కల్పించాలన్నాడు. కమిటీ కార్యక్రమాలు సైతం మానుకోట నుండే ప్రారంభిస్తే తెలంగాణలోని సబ్బండవర్గాలు హర్షంవెలిబుచ్చుతాయని అన్నాడు.ప్రతియేటా మానుకోట ఘటనను స్మరించుకునేలా భవిష్యత్ తరాలకు తెలంగాణ వీరత్వాన్ని అందించేలా ఉద్యమకారులు కలసికట్టుగా కార్యక్రమాన్ని నిర్వహిస్తే బాగుంటుందని పేర్కొన్నాడు. గతం, వర్తమానమే కాకుండా భవిష్యత్తులో తెలంగాణ వైపు కన్నెత్తి చూసే ఎవరికైనా మానుకోట రాళ్లు తరిమితరిమి కొడతాయని స్పష్టంచేశారు. విప్లవాల కోట మానుకోట ఉద్యమ జ్వాల తాడిత పీడిత ప్రజలగొంతుకై సూర్య చంద్రులున్నంతవరకూ విరాజిల్లుతూనే ఉంటుందని అన్నాడు.

# జువ్వాడి చొక్కా రావు చిత్ర పటానికి నివాళులు అర్పించిన మంత్రి పొన్నం ప్రభాకర్



**జనసైన్యం సిటి**

ఆంధ్ర ప్రదేశ్ మాజీ మంత్రి , కరీంనగర్ మాజీ ఎంపీ జువ్వాడి చొక్కా రావు గారి వర్ధంతి సందర్భంగా మినిస్టర్ క్వార్టర్స్ లో వారి చిత్ర పటానికి నివాళులు అర్పించిన మంత్రి పొన్నం ప్రభాకర్ .మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ..కరీంనగర్ జిల్లా రాజకీయాల్లో బిష్మ పితామహుడు జువ్వాడి చొక్కారావు గారి వర్ధంతి సందర్భంగా వారికి ఘన నివాళులు అర్పిస్తున్న..రాజకీయ జీవితాల్లో చొక్కరావు అందరికీ ఆదర్శం..నీతివంతమైన రాజకీయం చేస్తూ జిల్లా అభివృద్ధిలో తనకంటూ ముద్రవేసుకున్నారు..వారు నా రాజకీయ గురువు గా నాకు అన్ని విధాలుగా నాకు రాజకీయ అవకాశం కల్పించారు.. వారికి హృదయపూర్వక నివాళులు అర్పిస్తున్న..వారి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తున్నా..



బండారి అక్షయ్ పటేల్ కు జన్మదిన శుభాకాంక్షలు



సంద బోయిన ఉమేష్ (లడ్డు ) కు జన్మదిన శుభాకాంక్షలు



ఆంజనేయులు పల్లవి దంపతులకు పెళ్లి రోజు శుభాకాంక్షలు

# అసలు భయాలు రెండే! మిగతావన్నీ నేర్చుకున్నవే!



కత్తి జయలక్ష్మి

ఒక పసిబిడ్డ నవ్వుతుంటే ఇల్లంతా కాంతి నిండినట్లు ఉంటుంది. కానీ, అదే బిడ్డ అర్ధరాత్రి ఉలిక్కిపడి ఏడిస్తే? అసలు ఏ పాపమూ తెలియని ఆ పసి మనసులోకి భయం అనే చీకటి ఎక్కడి నుంచి వచ్చింది? పుట్టగానే ఏడుస్తూ ప్రపంచంలోకి అడుగుపెట్టే ప్రతి బిడ్డకూ కొన్ని భయాలు పుట్టుకతోనే వస్తాయి. మరి మిగతా భయాల సంగతి ఏంటి? దయ్యాలు, చీకటి, పరీక్షలు, సమాజం... వీటన్నిటినీ చూసి పిల్లలు ఎందుకు భయపడతారు?

ఈ భయాలను వారికి ఎవరు నేర్పుతున్నారు? పిల్లల మనస్సు అనే అద్భుతమైన ప్రయోగశాల గురించి, వారి భయాల వెనుక ఉన్న శాస్త్రీయ సత్యాల గురించి ఈ రోజు మనం మాట్లాడుకుందాం.

## 1 పుట్టుకతో వచ్చే భయాలు (Innate Fears)

మానవ పరిణామ క్రమంలో (జుజశీశ్రీబ్‌ఱశీఅ), ప్రాణాలను రక్షించుకోవడానికి ప్రకృతి మనకు పుట్టుకతోనే కొన్ని రక్షణ వలయాలను ఇచ్చింది. నవజాత శిశువుకు లోకం గురించి ఏమీ తెలియకపోయినా, కేవలం రెండే రెండు భయాలు పుట్టుకతో వస్తాయి.

### పెద్ద శబ్దాలు (Loud Noises)

నవజాత శిశువు దగ్గర ఒక్కసారిగా గట్టిగా చప్పట్లు కొట్టినా, లేదా ఏదైనా వస్తువు కింద పడి పెద్ద శబ్దం వచ్చినా ఆ బిడ్డ ఉలిక్కిపడి, చేతులు చాచి ఏడుస్తుంది. దీనిని సైకాలజీలో వీశీతీశీ =వటశ్రీవఞ అంటారు. ప్రమాదకరమైన శబ్దాల నుండి తనను తాను రక్షించుకోవడానికి మెదడు ఇచ్చే సహజమైన సిగ్నల్ ఇది.

### కింద పడిపోతామనే భయం (Fear of Falling)

బిడ్డను చేతుల్లోకి తీసుకున్నప్పుడు ఒక్కసారిగా కిందకు వదిలినట్లు చేస్తే, ఆ పాప గాల్లో చేతులు దేనికోసం అయినా పట్టుకోవడానికి అన్నట్లు చాచుతుంది. ఎత్తుల నుండి పడిపోతే ప్రాణానికి ప్రమాదం అనే ప్రాథమిక సూత్రం జీవకణాల్లోనే (Genetics) ముద్రించబడి ఉంటుంది.

## 2 మిగతా భయాలను పిల్లలు ఎలా నేర్చుకుంటారు?

పుట్టుకతో వచ్చే రెండు భయాలు మినహా, మిగిలినవన్నీ పిల్లలు తమ వాతావరణం నుండి అలవాటు చేసుకుంటారు. చీకటి, పాములు, దయ్యాలు, బల్లులు... ఇవేవీ పిల్లలకి పుట్టుకతో తెలియవు. ఇవన్నీ వారు పెరిగే కొద్దీ ఈ లోకం నుండి 'నేర్చుకునే' భయాలు మాత్రమే! దీని వెనుక ముఖ్యంగా మూడు రకాల సైకలాజికల్ మెకానిజమ్స్ ఉన్నాయి.

### Classical Conditioning (ప్రత్యక్ష అనుభవాలు)

ఒక చేదు అనుభవం వల్ల మనస్సులో భయం స్థిరపడిపోవడాన్ని 'కండిషనింగ్' అంటారు.

ఉదాహరణకు, ఒక చిన్నపిల్లాడు కుక్కపిల్లతో ఆడుకుంటున్నాడు. ఆ సమయంలో అకస్మాత్తుగా ఒక పెద్ద బాంబు పేలింది. ఆ పెద్ద శబ్దానికి (పుట్టుకతో ఉన్న భయం) బాబు భయపడి ఏడ్చాడు. కానీ, మెదడు ఏం చేస్తుందంటే, ఆ శబ్దంతో పాటు అక్కడ ఉన్న కుక్కపిల్లను కూడా లింక్ చేస్తుంది. దీనివల్ల తర్వాతి సారి కుక్కపిల్ల కనిపించగానే, బాంబు శబ్దం లేకపోయినా బాబు భయపడటం మొదలుపెడతాడు.

### Observational Learning (చూసి నేర్చుకోవడం)

పిల్లలు మాటల కంటే మన చేతలను ఎక్కువగా గమనిస్తారు. పెద్దల ప్రవర్తనను చూసి వారు భయాలను కాపీ కొడతావు.

ఉదాహరణకు, ఇంట్లో బల్లి లేదా బొద్దింక కనిపించగానే తల్లి గట్టిగా అరిచి, భయంతో దూరం జరిగితే... అది చూస్తున్న బిడ్డ మనసులో "ఓహో, బల్లి అంటే చాలా ప్రమాదకరమైన వస్తువు, దాన్ని చూస్తే భయపడాలి" అని ఫిక్స్ అయిపోతుంది.

### Informational Transimission (చెప్పడం ద్వారా)

మనం మాటల రూపంలో పిల్లల మనస్సులోకి ఎక్కించే భయాలు ఇవి. "అక్కడికి వెళ్ళకు, భూతం వస్తుంది", "పోలీస్ వస్తాడు, నిన్ను పట్టుకుపోతాడు" అని మనం చెప్పే కథలు కాలక్రమేణా నిజమైన భయాలుగా మారిపోతాయి.




## 3 పిల్లలకి భయాలు ఎవరు నేర్పుతారు?

నిజం చెప్పాలంటే, పిల్లలకి భయాన్ని నేర్పించేది శత్రువులు కాదు... వారి చుట్టూ ఉండే అత్యంత ఆత్మీయులే!

### Parents

అన్నం పెట్టడానికో, మాట వినడానికో 'భూతం, దయ్యం, పోలీస్, జోజో' అని భయపెడుతుంటారు. దీనివల్ల పిల్లల్లో అభద్రతాభావం (Insecurity) పెరుగుతుంది. ఫలితంగా వారు ఒంటరిగా ఉండటానికి, పక్క గదిలోకి వెళ్ళడానికి కూడా భయపడతారు.

### Relatives & Society

"చదవకపోతే పిచ్చోడివి అయిపోతావ్", "మార్కులు రాకపోతే ఎందుకూ పనికిరావు", "అలా చేస్తే అందరూ నవ్వుతారు" అంటూ నిరంతరం భయపెడుతుంటారు. దీనివల్ల పిల్లల్లో స్టేజ్ ఫియర్, పరీక్షల భయం (Exam Anxiety), భవిష్యత్తుపై తీవ్రమైన ఆందోళన మొదలవుతాయి.

### Media & Gadgets

టీవీల్లో, ఫోన్లలో చూసే హర్రర్ సినిమాలు, యూట్యూబ్‌లో వచ్చే భయంకరమైన కార్టూన్లు, లేదా వయసుకు మించిన క్రూరమైన వీడియో గేమ్స్ పిల్లల సబ్‌కాన్షియస్ మైండ్‌ను దెబ్బతీస్తాయి. దీనివల్ల రాత్రి పూట పీడకలలు రావడం, చీకటిని చూసి వణకడం జరుగుతుంది.

## 4 వయసును బట్టి మారే భయాల కాలక్రమం (Fear Timeline)

పిల్లలు ఎదుగుతున్న కొద్దీ వారి ఊహాశక్తి పెరుగుతుంది, దానితో పాటే భయాల స్వరూపం కూడా మారుతుంది.

0 నుండి 1 సంవత్సరం: అపరిచితుల భయం

దీనిని 'స్ట్రేంజర్ యాంగ్జైటీ' (Stranger Anxiety) అంటారు. తల్లిదండ్రులు కాకుండా కొత్తవారు ఎవరైనా ఎత్తుకుంటే పాప ఏడుస్తుంది. అలాగే తల్లి కంటికి కనిపించకపోతే శాశ్వతంగా దూరమైపోయిందనే భయం (Separation Anxiety) కూడా ఈ వయసులోనే ఉంటుంది.

2 నుండి 4 సంవత్సరాలు: ఊహాజనిత భయాలు

ఈ వయసులో పిల్లలకు నిజానికి, ఊహకు తేడా తెలియదు. అందుకే చీకటి అంటే భయం, మంచం కింద దయ్యం ఉందనే భయం, బాత్‌రూమ్ ఫ్లష్ సౌండ్ చూసి భయపడటం వంటివి చేస్తారు.

5 నుండి 8 సంవత్సరాలు: వాస్తవిక భయాలు

ఇప్పుడు పిల్లలకి లోకంపై అవగాహన వస్తుంది. ప్రమాదాలు, గాయాలు కావడం, దొంగలు పడటం, పిడుగులు పడటం, లేదా తల్లిదండ్రులకు ఏమైనా అవుతుందేమో అనే భయాలు మొదలవుతాయి.

9 నుండి 12o సంవత్సరాలు: సామాజిక భయాలు

ఈ వయసులో భయం శారీరకమైనది కాదు, మానసికమైనది. క్లాస్‌లో అందరి ముందు మాట్లాడటానికి భయం (Stage Fear), స్నేహితులు నన్ను తక్కువ చేస్తారేమో అనే భయం (Social Rejection), పరీక్షల్లో ఫెయిల్ అవుతామనే భయం ఎక్కువగా ఉంటాయి.

## 5 పిల్లలను భయం నుండి ఎలా బయటపడేయాలి?

పిల్లల మనస్సు ఒక పచ్చి మట్టి కుండ లాంటిది. దానికి ఏ ఆకారం ఇస్తే ఆ ఆకారమే వస్తుంది. వారిని ధైర్యవంతులుగా మార్చడానికి కొన్ని ముఖ్యమైన సూత్రాలు.

భయాన్ని అవహేళన చేయకండి: "దీనికేనా భయపడేది? నువ్వు పిరికివాడివి" అని ఎగతాళి చేయొద్దు. అది వారి ఆత్మవిశ్వాసాన్ని దెబ్బతీస్తుంది. "నీకు భయంగా ఉందా? పర్లేదు, నేను ఉన్నానుగా" అనే నమ్మకాన్ని ఇవ్వండి.

భయపెట్టే పద్ధతులు ఆపండి: అన్నం తినిపించడానికి లేదా నిద్రపుచ్చడానికి దయ్యాలు, దొంగల పేర్లు చెప్పడం ఇప్పటికైనా మానేయండి.

ఎదుర్కోవడం నేర్పించండి (Exposure): చీకటి అంటే భయం ఉంటే, చీకటి గదిలోకి మొదట మీరు కలిసి వెళ్ళండి. అక్కడ ఏమీ లేదని టార్చ్ వేసి చూపించండి. భయాన్ని దాచిపెట్టడం కాదు, దాన్ని ఫేస్ చేయడం నేర్పించాలి.

మీ ధైర్యమే వారి బలం: పిల్లల ముందు మీరు ఎంత ప్రశాంతంగా, ధైర్యంగా ఉంటే... మిమ్మల్ని చూసి వారు అంతకంటే రెట్టింపు ధైర్యాన్ని అలవాటు చేసుకుంటారు.

భయం అనేది చెడ్డది కాదు, అది మనల్ని కాపాడే ఒక హెచ్చరిక లాంటిది. కానీ, అది హద్దులు దాటి పిల్లల ఎదుగుదలను ఆపేయకూడదు. పిల్లలకి ఒక సురక్షితమైన, ప్రేమాపూర్వకమైన వాతావరణాన్ని అందిద్దాం... వారిని రేపటి తరం ధీరులుగా తీర్చిదిద్దుదాం!



అజయ్‌పాల్ సింగ్‌కు జన్మదిన శుభాకాంక్షలు

# ఉత్సుకతను శక్తిగా మార్చుకో

ఉత్సుకతను శక్తిగా మార్చుకో
అభివృద్ధిలో సారథివై సాగిపో
ఓ మనిషి ఆలోచనల
ప్రవాహాన్ని ఆపకు
నీలోని ఉత్సుకతను
మేల్కొలుపు
ఆలోచనే నీ ఆయుధం
ఆలోచనే నీ అభివృద్ధి
ఆలోచనే నీ చైతన్యం
ఉత్సాహం ఉషారు
ఉల్లాసం నీ జీవన శైలి
అవుతే ప్రగతి సాధన
నీ కార్యచరణ ఔతది
ప్రశ్నించే నైజం
నీకు ఒక వరం
అదే నీప్రగతికి
మూలాధారం
మనసులో కలిగే
ఆలోచలను చేతుల్లో
చూపే శక్తిగా మార్చు
ఆశయాల వైపు
అడుగులు వేస్తూ
లక్ష్యసాధనకు
ఉపక్రమించు
ఊహల ప్రపంచం దాటిపో
వాస్తవ రూపం వైపు సాగిపో
వట్టి మాటలు కట్టి పెట్టి
గట్టి మేలు తల పెట్టవోయి
ప్రతి నిమిషాన్ని
సద్వినియోగం చేస్తూ
నీ సృజనను శ్రమను
ఉత్పాదకత శక్తిగా మార్చు
శక్తిని వృధా చేయక
మారుతున్న కాలంతో
నీవు మారి నైపుణ్యాలకు
పదును పెట్టు అభివృద్ధిని
మొదలు పెట్టు
సానుకూల ఆలోచనలతో
సమాజాన్ని మార్చేయ్
పట్టుదల సంకల్పంతో
ఉత్సాహంతో లక్ష్య సాధనకు
ముందడుగు వేయాలి
నీ ప్రగతి పయనం సాగాలి
విజయతీరాలను తాకాలి
నీలోని ఉత్సుకత కొత్త
ఆలోచనలను ప్రశ్నలను
రేకెత్తించటానికి
మొదటి అడుగు కావాలి
ఉత్సుకత శక్తి సామర్థ్యాల
మేళవింపుతో మెరుగైన
ప్రగతిశీల కార్యాచరణతో
మెరుగైన సమాజ అభివృద్ధిలో
సారధిగా సాగిపో
ఉత్సుకత ఉల్లాసం
ఉత్సాహం ఊపిరిగా
సమాజంలో ఉత్పాదక
శక్తిగా ఎదిగి
వికసిత భారత్ లక్ష్య
సాధనకు ఉపక్రమించాలి



నేదునూరి కనకయ్య

# ఐరాస శాంతి పరిరక్షకుల సేవలు అనన్య సామాన్యం

డాక్టర్ బుర్ర మధుసూదన్ రెడ్డి

(29 మే "అంతర్జాతీయ ఐరాస శాంతి పరిరక్షకుల దినం" సందర్భంగా)



ప్రపంచవ్యాప్తంగా పలు యుద్ధాలు, అంతర్గత సంక్షోభాలు, పర్యావరణ విపత్తులు వ్యాపించిన సంధి కాలంలో మనం ఉన్నాం. ఇలాంటి సంక్షోభ ప్రాంతాల్లో సామాన్య ప్రజలు పడే బాధలు వర్ణనాతీతం. ప్రమాదకర, ప్రాణాపాయ దుస్థితుల్లో చావు, బతుకుల మధ్య బతుకులు ఈడుస్తున్న పిల్లలు, మహిళలు, సామాన్య ప్రజలను ఆదుకోవడానికి ఐరాస చొరవతో శాంతి పరిరక్షణకు దళాలను (పీస్‌కీపర్స్) ఏర్పాటు చేసి ప్రపంచ నలుమూల సంక్షోభ మంటల్లో చిక్కుకున్న అభాగ్యులను ఆదుకోవడం 29 మే 1948 నుంచి ప్రారంభమైంది. ఈ మహత్తర కార్యక్రమానికి గుర్తుగా ప్రతి ఏట 29 మే రోజున ప్రపంచదేశాలు "అంతర్జాతీయ ఐరాస శాంతి పరిరక్షకుల దినం" లేదా "ఇంటర్నేషనల్ డే ఆఫ్ యూఎన్ పీస్‌కీపర్స్" పాటించుట ఆనవాయితీగా మారింది. 2026 ఇంటర్నేషనల్ డే ఆఫ్ యూఎన్ పీస్‌కీపర్స్ ఇతివృత్తంగా "శాంతి పరిరక్షణకు పెట్టుబడి పెడదాం (ఇన్వెస్ట్ ఇన్ పీస్)" అనబడే అంశాన్ని తీసుకొని ప్రచారం నిర్వహించడం జరిగింది. శాంతి పరిరక్షణ దళాల్లో ఎంపిక చేసిన పౌరులు, మిలటరీ, పోలీసు సిబ్బంది పాల్గొనడం జరుగుతున్నది. ఇప్పటి వరకు ఐరాస దాదాపు 77 శాంతి పరిరక్షణ దళాలను వివిధ సంక్షోభ ప్రాంతాలకు పంపించడా జరిగిందని గమనించాలి.

**శాంతి పరిరక్షకుల త్యాగాలు మరువలేనివి:**

అత్యంత ప్రమాదకర వాతావరణాల్లో ప్రాణాలకు తెగించి అమూల్య సేవలను అందిస్తున్న శాంతి పరిరక్షకుల సేవలను గుర్తించడంతో పాటు తమ విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన త్యాగధనులను గుర్తు చేసుకోవడానికి ఈ వేదిక వినియోగపడుతున్నది. నేటికీ 68,000 శాంతి పరిరక్షకులు ప్రపంచవ్యాప్తంగా తమ సేవలను విస్తరించడా జరుగుతోంది. అదే విధంగా ఇప్పటి వరకు దాదాపు 4,400 మంది శాంతి పరిరక్షకుల విధి నిర్వహణలో తమ ప్రాణాలను సహితం కోల్పోయారు. చావు కోరల్లో చిక్కుకొని బిక్కు బిక్కున జీవితాలు గడుపుతున్న అభాగ్యులకు ఆశా దీపాలుగా శాంతి పరిరక్షకులు నిలుస్తున్నారు. లైబేరియా, నమీబియాల నుంచి కాంబోడియా వరకు ఆకలి కోరల్లో చిక్కిన బడుగు జీవులకు ఆపన్నహస్తం అందిస్తున్న శాంతి పరిరక్షకుల సేవలు గాజా, ఉక్రెయిన్ లాంటి యుద్ధ క్షేత్రాలకు చెందిన ప్రజలు/పిల్లలు/మహిళలకు కూడా శాంతి పరిరక్షక దళాలు గొడుగులు పట్టడం చూస్తున్నాం.

మన పరిసర పౌర సమాజంలో కూడా ఆకలి కోరల్లో చిక్కి అలమటిస్తున్న అభాగ్యుల ఎందరో ఉన్నారని గమనించి మనం కూడా అవసరార్థులకు చేయూతను ఇవ్వడానికి ప్రయత్నాలు చేద్దాం. కొన ఊపిరిలో ఉన్న జీవచ్ఛవాలకు ఊపిరి పోద్దాం. నిత్యజీవితంలో మనం కూడా శాంతి పరిరక్షకులమని చేతల్లో రుజువు చేసుకుందాం.

# పండిత్ దీన్ దయాళ్ ప్రశిక్షణా మహా అభియాన్ బిజెపి శ్రేణుల శిక్షణ తరగతులు



జనసైన్యం సిటీ

పండిత్ దీన్ దయాళ్ ప్రశిక్షణా మహా అభియాన్( కరీంనగర్ జిల్లా బిజెపి శ్రేణుల శిక్షణ) తరగతులు ఈనెల 30, 31 న నిర్వహించనున్నారు. తిమ్మాపూర్ మండలం మహాత్మా నగర్ లోని శ్రీ చైతన్య ఇంజనీరింగ్ కళాశాల వేదికగా రెండు రోజులపాటు శిక్షణ తరగతులను ఘనంగా నిర్వహించడానికి , నిర్వహణ నిమిత్తం వివిధ విభాగాలకు సంబంధించి కమిటీలను ఏర్పాటు చేశారు. ఈ మేరకు గురువారం రోజున శిక్షణ తరగతుల వేదిక ప్రాంగణం వద్ద బిజెపి జిల్లా అధ్యక్షుడి గంగాడి కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో ముఖ్య నేతలతో, శిక్షణా తరగతుల కు సంబంధించి వివిధ విభాగాల బాధ్యులతో సన్నాక సమావేశం జరిగింది. ఈ సందర్భంగా గంగాడి కృష్ణారెడ్డి మాట్లాడుతూ . భారతీయ జనతా పార్టీ సంస్థా గత నిర్మాణాన్ని బలోపేతం చేయడానికి, పార్టీ శ్రేణులకు నాయకులకు కార్యకర్తలకు సిద్ధాంతపరమైన అవగాహన కల్పించేందుకు పండిత్ దీన్ దయాళ్ ప్రశిక్షణా మహా అభియాన్(శిక్షణ కార్యక్రమం) దేశవ్యాప్తంగా జరుగుతుందని తెలిపారు. ముఖ్యంగా పండిత్ దీన్ దయాల్ ఉపాధ్యాయ ప్రతిపాదించిన సమగ్ర మానవతావాదం , అంత్యోదయ (చిట్ట చివరి వ్యక్తికి సంక్షేమం ) సిద్ధాంతాలపై అవగాహన కల్పించడం, పార్టీ కార్యకర్తలకు బూత్ నిర్వహణ, కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లడం, సోషల్ మీడియా , సంస్థాగత బాధ్యతలపై శిక్షణ అందించడంతోపాటు కార్యకర్తల్లో క్రమశిక్షణ దేశభక్తి సేవా భావాన్ని పెంపొందించే దిశలో, పార్టీ విస్తరణ కోసం కరీంనగర్ జిల్లాలో ఈనెల 30,31 తేదీలలో నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. శిక్షణ తరగతుల ప్రారంభోత్సవానికి బిజెపి రాష్ట్ర అధ్యక్షులు రామచంద్రరావు, ముగింపు ( సమారోప్) కు కేంద్ర మంత్రి బండి సంజయ్ లు ముఖ్య అతిథులుగా హాజరై పార్టీ శ్రేణులకు దిశా నిర్దేశం చేస్తారని తెలిపారు. శిక్షణ కార్యక్రమానికి జిల్లాలోని పార్టీ అపేక్షితులు తప్పకుండా హాజరై విజయవంతం చేయాలని గంగాడి కృష్ణారెడ్డి ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో బీజేపీ జిల్లా ప్రశిక్షణ కన్వీనర్ మాడ వెంకట్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి బత్తుల లక్ష్మీనారాయణ, సంచలన సమితి ప్రముఖ్ గుజ్జ శ్రీనివాస్, కార్యక్రమ ప్రముఖ్ కళ్ళెం వాసుదేవ రెడ్డి వ్యవస్థ ప్రముఖ్ ఇనకొండ నాగేశ్వర్ రెడ్డి, సహ ప్రముక్ చింతం శ్రీనివాస్ వివిధ విభాగాలకు సంబంధించిన ప్రముక్ లు, ప్రబంధకులు బోంతల కళ్యాణ్ చంద్ర , సుగుర్తి జగదీశ్వర చారి, కనుమల్ల గణపతి, దండు కొమురయ్య, రంగు భాస్కరాచారి, పుష్పాల రఘు, అడిచేర్ల రాజు, బండ రమణ రెడ్డి , గుంజేటి శివకుమార్ , పైడిపల్లి శ్రీనివాస్ , రామిడి మహేందర్ రెడ్డి ,బుట్ల శ్రీనివాస్, మావురపు సంపత్, వేల్పుల ఓదెలు, గడ్డం అరుణ్ గొట్టిముక్కల తిరుపతి రెడ్డి, కన్నం సాయి, అలివేలు సమ్మిరెడ్డి , దాసరి రమణారెడ్డి, కనుగంటి మధుకర్ రెడ్డి దూలం కిరణ్ , గుర్రాల వెంకటరెడ్డి, బోనాల మోహన్ , తనకు సాయి, అన్నాజీ వినీత్ కుమార్ , ప్రఫుల్ , జి వినోద్ , కడార్ల విమల్ కుమార్ , జయంత్ , కాల్వ శ్రీనివాస్, వి. ప్రవీణ్, రాపాక ప్రవీణ్ , కొట్టాల శ్రీనివాస్, జక్కోజు అనిల్ కుమార్ , బూడిద అశోక్ , రమేష్, అందేశేఖర్, దుర్శెట్టి అజయ్, దురిశెట్టి రమేష్ , ఎర్రోజు లక్ష్మణ్ , సంఘ నరేష్, చల్లూరి శ్రీధర్ , బుర్ర శ్రీనివాస్ , జాడి రాజు , ప్రదీప్ రెడ్డి, రవీందర్ యాదవ్, ఆకుల అనిల్, జంగ సునీల్ రెడ్డి , పి .కృష్ణ కిషోర్, కొయ్యడ శ్రీనివాస్ , గొల్లపల్లి మల్లేశం, పబ్బ తిరుపతి, కసాడి సంపత్ , సుగుణాకర్, సంతోష్ లతోపాటు మహిళా విభాగానికి సంబంధించి గుర్రాల నిర్మలారెడ్డి, చొప్పరి జయ శ్రీ , ఆవుల కీర్తి, చింతం వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# రన్నింగ్ కాలమ్

అకాల వర్షంతో
తడిసిపోయిన ధాన్యం
చేతికొచ్చిన పంట
అమ్ముకోలేని దైన్యం

బాధ్యత నీదేనంటూ
కేంద్రరాష్ట్ర ప్రభుత్వాలు
వదిలేస్తే మిగులునా
అన్నదాత జవసత్వాలు



-పెనుగొండ బసవేశ్వర్..

## ఇల్లంతకుంట మండల వ్యాప్తంగా బక్రీద్ పండుగ వేడుకలు



**జనసైన్యం సిటి**

.రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలములోని అన్ని గ్రామాల్లో ఈరోజు ఈద్గాలు, మసీదుల్లో ముస్లిం సోదరులు ప్రత్యేక సామూహిక ప్రార్థనలు నిర్వహించి, ఒకరికొకరు ఈద్ ముబారక్ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఇల్లంతకుంట మండలములో పవిత్ర బక్రీద్ పండుగ సందర్భంగా రేపాక గ్రామములో జామా మసీద్ ఈద్గా వద్ద వేడుకలకు ముస్లిం సోదరులు ప్రత్యేక ప్రార్థనలలో ముస్లింలు.. మత పెద్దల ప్రవచనాలు విన్న తర్వాత అల్లాహ్ ప్రత్యేక ప్రార్థనలు చేశారు.త్యాగానికి, భక్తికి ప్రతీక అయిన పవిత్ర బక్రీద్ (ఈద్–ఉల్–అజ్హా) పండుగను ముస్లింలు అత్యంత భక్తిశ్రద్ధలతో, ఘనంగా జరుపుకుంటున్నారు. ప్రార్థనలు నిర్వహించి, ఒకరికొకరు ఆలింగనం చేసుకుని ఈద్ ముబారక్ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈద్గా వద్ద శాంతియుత వాతావరణంలో పండుగ జరుపుకునేలా ఎస్సై సిరిసిల్ల అశోక్ కుమార్ బందోబస్తు ఏర్పాటు చేశారు అనంతరం ఒఅ సిరిసిల్ల అశోక్ కుమార్ ఒకరికొకరు అలింగణం చేసుకొని ఈద్ ముబారక్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇల్లంతకుంట మండలములోని మత పెద్ద మహమ్మద్ సలావుద్దీన్ .తో పాటు గ్రామ అధ్యక్షుడు మైమూద్.మరియు కులస్తులు హైమద్ హుస్సేన్ మొహమ్మద్ ఆలీం.. యూసఫ్.రహీం.సమీర్...మహేబూబు అలి నసీరుద్దీన్.. తదితరులు.పాల్గొన్నారు.

# భక్తిశ్రద్ధలతో బక్రీద్ వేడుకలు.



**జనసైన్యం సిటి**

త్యాగం, భక్తి, మానవత్వానికి ప్రతీకగా నిలిచే బక్రీద్ (ఈద్–ఉల్–అధా) పర్వదినాన్ని ఇబ్రహింపట్నం మండల వ్యాప్తంగా ముస్లిం సోదరులు గురువారం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ప్రవక్త హజ్రత్ ఇబ్రహీం అల్లాహ్ ఆజ్ఞను శిరసావహిస్తూ తన కుమారుడిని సైతం త్యాగం చేసేందుకు సిద్ధపడిన మహోన్నత ఘట్టాన్ని స్మరించుకుంటూ ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఉదయాన్నే ముస్లిం సోదరులు గ్రామాల్లోని ఈద్గాల వద్దకు పెద్ద సంఖ్యలో చేరుకున్నారు. ఈద్ నమాజ్‌లో పాల్గొని దేశ ప్రజల శాంతి, సౌభ్రాతృత్వం, సుఖసంతోషాలు, సమాజ శ్రేయస్సు కోసం ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా ఇమామ్‌లు బక్రీద్ పర్వదిన విశిష్టతను వివరిస్తూ త్యాగనిరతి, దయ, కరుణ, సేవాభావం, మానవత్వం వంటి విలువలను ప్రతి ఒక్కరూ ఆచరించాలని సూచించారు. పవిత్ర ఖురాన్ బోధనలను అనుసరిస్తూ స్వార్థం, అసూయ, రాగద్వేషాలను విడిచిపెట్టి ప్రేమ, సోదరభావం, పరస్పర గౌరవంతో జీవించాలని పిలుపునిచ్చారు. మహ్మద్ ప్రవక్త చూపిన మార్గంలో నడుస్తూ సత్ప్రవర్తనతో జీవనం సాగించాలని పేర్కొన్నారు.ఈకార్యక్రమంలో ముస్లిం సోదరులు తదితరులు పాల్గొన్నారు.

## వడదెబ్బ పై సాంస్కృతిక సారథి కళా ప్రదర్శన




జిల్లా కలెక్టర్ గారి ఆదేశాల మేరకు పౌర సంబంధాల శాఖ నేతృత్వంలో తెలంగాణ సాంస్కృతిక సారథి శ్రీకాంత్ చారి కళాబృందం కరీంనగర్ రూరల్ ఎలబోతారం గ్రామంలో ఎండ దెబ్బ, వడగాలులు, ఉపశమనం పలు జాగ్రత్తల పై సాంస్కృతిక సారధి కళాబృందం పాటలు పాడుతూ అవగాహన కల్పించారు నెత్తికి రుమాల్ చుట్టుకోవాలి, చేతిలో గొడుగు, తెల్లని వస్త్రాలు, స్త్రీలు కాటన్ చీరలు ధరించాలనీ తెలియజేశార. మజ్జిగ, నిమ్మరసం శీతల పానీయాలు సేవించవలసిందిగా విజ్ఞప్తి చేశారు.ప్రతి ఒక్కరు ప్రతిరోజు సగటున 5 లీటర్ల నీళ్లు తాగవలసిందిగా విజ్ఞప్తి చేశారు. ఎండ ముదరక ముందే పనులను చేసుకోవాల్సిందిగా విజ్ఞప్తి చేశారు కార్యక్రమంలో హెడ్ ఆఫీస్ రచయితల సంఘం ఇంచార్జ్ బోడ చంద్ర ప్రకాష్, గొల్లపల్లి శ్రీకాంత్ చారి, మురళి, శంకర్, తిరుపతి, అశోక్, శ్రీను, వాణి, ఝాన్సీ, అర్చన, స్నేహ, రాధ, లావణ్య, శ్రీలత, సంధ్య, సోనీ తదితరులు పాల్గొన్నారు.

# ఒకే దేశం - ఒకే జ్ఞాన ప్రాప్తి (ఓఎన్ఓఎస్)



డాక్టర్.కోలాహలం రామ్ కిశోర్

భారతదేశంలో ఉన్నత విద్య, పరిశోధన రంగాలను బలోపేతం చేయడానికి కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన కీలక కార్యక్రమాలలో "ఒన్ నేషన్ - ఒన్ సబ్స్క్రిప్షన్" (ఓఎన్ఓఎస్) ఒకటి. డిజిటల్ యుగంలో జ్ఞానం, పరిశోధన, శాస్త్రీయ సమాచారానికి సమాన ప్రాప్తి కల్పించడం దీని ప్రధాన లక్ష్యం. దేశవ్యాప్తంగా ఉన్న విశ్వవిద్యాలయాలు, కళాశాలలు, పరిశోధనా సంస్థలు అంతర్జాతీయ శాస్త్రీయ జర్నల్స్, ఈ-రిసోర్సులను అధిక ఖర్చులు లేకుండా పొందే విధంగా ఈ పథకాన్ని రూపొందించారు.

ప్రస్తుతం ప్రపంచ స్థాయి పరిశోధనలో డేటా, జర్నల్స్, ఈ-పుస్తకాలు, పరిశోధనా పత్రాలకు ప్రాప్తి ఎంతో కీలకంగా మారింది. కానీ భారతదేశంలోని అనేక ప్రభుత్వ విశ్వవిద్యాలయాలు, చిన్న పరిశోధనా సంస్థలు అధిక చందా రుసుముల కారణంగా ఈ వనరులను పొందలేకపోతున్నాయి. ఈ అసమానతను తగ్గించేందుకు ఓఎన్ఓఎస్ ను కేంద్ర ప్రభుత్వం ముందుకు తీసుకువచ్చింది.

ఈ పథకం యొక్క ప్రధాన లక్ష్యం దేశంలోని ప్రతి విద్యార్థి, అధ్యాపకుడు, పరిశోధకుడు సమానంగా ప్రపంచ స్థాయి జ్ఞాన వనరులను వినియోగించుకునే అవకాశాన్ని కల్పించడం. ప్రస్తుతం పెద్ద ఇండియన్ ఇన్‌స్టిట్యూట్స్ ఆఫ్ టెక్నాలజీ (ఐఐటీలు), ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ (ఐఐఎస్సీ), కేంద్ర విశ్వవిద్యాలయాలకు మాత్రమే అనేక అంతర్జాతీయ జర్నల్స్ ప్రాప్తి ఉంది. గ్రామీణ ప్రాంతాల కళాశాలలు, రాష్ట్ర విశ్వవిద్యాలయాలు, చిన్న పరిశోధనా సంస్థలు ఈ సౌకర్యాల నుంచి దూరంగా ఉన్నాయి. ఓఎన్ఓఎస్ ద్వారా ఈ అంతరాన్ని తగ్గించాలనే ఉద్దేశం ఉంది.

"ఒకే దేశం - ఒకే చందా" అనే విధానంలో ప్రభుత్వం ఒకే ఒప్పందం ద్వారా ప్రపంచంలోని ప్రముఖ పబ్లిషింగ్ సంస్థల జర్నల్స్ ను సమిష్టిగా పొందాలని లక్ష్యంగా పెట్టుకుంది.

ఈ కార్యక్రమాన్ని అమలు చేయడంలో విద్యాశాఖ ప్రధాన పాత్ర పోషిస్తుంది. దీనికి అనుబంధంగా యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ (యూజీసీ), ఇన్ఫర్మేషన్ అండ్ లైబ్రరీ నెట్‌వర్క్ సెంటర్ (ఇన్‌ఫ్లిబ్‌నెట్), ఈ-శోధ్ సింధు కన్సార్టియం వంటి సంస్థలు కీలక బాధ్యతలు నిర్వహిస్తాయి.

ఇన్‌ఫ్లిబ్‌నెట్ కేంద్ర కార్యాలయం గుజరాత్ రాష్ట్రంలోని గాంధీనగర్‌లో ఉంది. ఇది విశ్వవిద్యాలయాల మధ్య డిజిటల్ సమాచారాన్ని అనుసంధానించే జాతీయ స్థాయి సంస్థ. ఈ-శోధ్ సింధు ఇప్పటికే అనేక విశ్వవిద్యాలయాలకు ఈ-జర్నల్స్ అందిస్తోంది. ఓఎన్ఓఎస్ అమలులో ఈ వ్యవస్థ మరింత విస్తృత రూపం దాల్చనుంది.

ఈ కార్యక్రమంలో కేంద్ర ప్రభుత్వం అంతర్జాతీయ ప్రచురణ సంస్థలతో చర్చలు జరిపి సమిష్టి లైసెన్స్ ఒప్పందాలు కుదుర్చుకుంటుంది. ఎల్సివియర్, స్ప్రింగర్ నేచర్, వైలీ, టేలర్ అండ్ ఫ్రాన్సిస్, సెజ్ వంటి ప్రపంచ ప్రఖ్యాత పబ్లిషర్లు తమ జర్నల్స్, డేటాబేస్‌లకు చందా వసూలు చేస్తుంటారు. సాధారణంగా ఒక్కో విశ్వవిద్యాలయం విడిగా చందా చెల్లించాల్సి ఉంటుంది. దీనివల్ల కోట్ల రూపాయల భారం పడుతుంది. ఓఎన్ఓఎస్ ద్వారా కేంద్ర ప్రభుత్వం ఒకే ఒప్పందంతో దేశవ్యాప్తంగా వేలాది సంస్థలకు ప్రాప్తి కల్పించాలనుకుంటోంది. ఇది ఖర్చు తగ్గింపుతో పాటు సమిష్టి చర్చల ద్వారా తక్కువ ధరలకు వనరులు పొందే అవకాశాన్ని ఇస్తుంది.

భారతదేశంలో ప్రస్తుతం 1,100 కంటే ఎక్కువ విశ్వవిద్యాలయాలు, 45,000కు పైగా కళాశాలలు ఉన్నాయి. లక్షలాది మంది విద్యార్థులు ఉన్నత విద్యను అభ్యసిస్తున్నారు. అయితే ప్రపంచ స్థాయి పరిశోధనా పత్రాలకు సమాన ప్రాప్తి లేదు. నేషనల్ ఎడ్యుకేషన్ పాలసీ - 2020 (ఎన్ఈపీ 2020) కూడా డిజిటల్ విద్య, పరిశోధన, బహుళశాఖల అధ్యయనాలకు ప్రాధాన్యం ఇచ్చింది. ఓఎన్ఓఎస్ ఈ లక్ష్యాలకు అనుసంధానమైన కార్యక్రమంగా భావిస్తున్నారు.

ఈ పథకం వల్ల కలిగే ప్రయోజనాలు అనేకం. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల విద్యార్థులకు ప్రపంచ స్థాయి పరిశోధన సమాచారానికి ప్రాప్తి పెరుగుతుంది. ఇప్పటివరకు ఖరీదైన జర్నల్స్ ను చదవలేని విద్యార్థులు కూడా తాజా పరిశోధనలను తెలుసుకునే అవకాశం పొందుతారు. పరిశోధన నాణ్యత పెరుగుతుంది. భారతీయ పరిశోధకులు అంతర్జాతీయ స్థాయి పత్రికల్లో ప్రచురణలు చేయడానికి అవసరమైన నేపథ్య సమాచారాన్ని సులభంగా పొందగలుగుతారు. విద్యా అసమానతలు కొంత మేర తగ్గే అవకాశం ఉంది. ఒకే విధానంతో దేశవ్యాప్తంగా డిజిటల్ జ్ఞాన వనరులు అందుబాటులోకి రావడం వల్ల పరిశోధనలో వేగం పెరిగే అవకాశముంది.

ఇంకా మరో ముఖ్యమైన ప్రయోజనం ప్రభుత్వ ఖర్చుల నియంత్రణ. ప్రతి విశ్వవిద్యాలయం విడివిడిగా చందాలు చెల్లించడానికి బదులుగా సమిష్టి కొనుగోలు విధానం ద్వారా భారీ మొత్తంలో ఆదా చేయవచ్చు. అంతేకాకుండా దేశవ్యాప్తంగా పరిశోధనా సంస్కృతిని ప్రోత్సహించవచ్చు. చిన్న కళాశాలల అధ్యాపకులు కూడా అంతర్జాతీయ స్థాయి సమాచారాన్ని ఉపయోగించి బోధనను మెరుగుపరచగలరు. పేటెంట్లు, ఆవిష్కరణలు, స్టార్టప్ పరిశోధనలకు ఇది తోడ్పడవచ్చు.

అయితే ఓఎన్ఓఎస్ పై కొన్ని విమర్శలు, పరిమితులు కూడా ఉన్నాయి. ముఖ్యంగా అంతర్జాతీయ ప్రచురణ సంస్థలపై అధిక ఆధారపడటం ఒక సమస్యగా భావిస్తున్నారు. ఎల్సివియర్ వంటి పబ్లిషింగ్ దిగ్గజాలు ఇప్పటికే ప్రపంచవ్యాప్తంగా అధిక లాభాలు పొందుతున్నాయని విమర్శలు ఉన్నాయి. ప్రభుత్వ నిధులు భారీగా విదేశీ ప్రచురణ సంస్థలకు వెళ్లే ప్రమాదం ఉందని కొందరు మేధావులు అంటున్నారు. మరోవైపు భారతీయ ఓపెన్ యాక్సెస్ జర్నల్స్ అభివృద్ధి దెబ్బతినే అవకాశం ఉందని ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి.




డిజిటల్ అసమానత కూడా ఒక కీలక సమస్య. గ్రామీణ ప్రాంతాల్లో ఇంకా ఇంటర్నెట్ సదుపాయాలు, డిజిటల్ పరికరాలు తగిన స్థాయిలో లేవు. కేవలం ఈ-జర్నల్స్ అందుబాటులో ఉండటం సరిపోదు; వాటిని వినియోగించగల మౌలిక సదుపాయాలు కూడా అవసరం. అనేక రాష్ట్ర విశ్వవిద్యాలయాల్లో లైబ్రరీ సిబ్బంది కొరత, డిజిటల్ శిక్షణ లోపం వంటి సమస్యలు ఉన్నాయి. ఓఎన్ఓఎస్ విజయవంతం కావాలంటే డిజిటల్ లిటరసీ, లైబ్రరీ మౌలిక వసతులు, హైస్పీడ్ ఇంటర్నెట్ వంటి అంశాలను కూడా బలోపేతం చేయాలి.

ఇంకా మరో విమర్శ ఏమిటంటే పరిశోధనను పూర్తిగా చందా ఆధారిత జర్నల్స్ చుట్టూ కేంద్రీకరించడం సరైన పరిష్కారం కాదని కొందరు విద్యావేత్తలు భావిస్తున్నారు. ఓపెన్ యాక్సెస్ పరిశోధన, స్వదేశీ జర్నల్ ప్రచురణలను కూడా సమాంతరంగా ప్రోత్సహించాల్సిన అవసరం ఉందని సూచిస్తున్నారు. లేకపోతే జ్ఞానంపై కార్పొరేట్ ఆధిపత్యం మరింత పెరిగే ప్రమాదం ఉందని హెచ్చరిస్తున్నారు.

మొత్తంగా చూస్తే "ఒన్ నేషన్ - ఒన్ సబ్స్క్రిప్షన్" భారత ఉన్నత విద్యా వ్యవస్థలో ఒక కీలక మార్పుకు దారితీయగల కార్యక్రమం. ఇది సక్రమంగా అమలైతే గ్రామీణ విద్యార్థుల నుంచి ప్రముఖ పరిశోధకుల వరకు అందరికీ సమాన జ్ఞాన ప్రాప్తి సాధ్యమవుతుంది. అయితే దీని విజయానికి కేవలం చందా ఒప్పందాలు సరిపోవు. డిజిటల్ మౌలిక వసతులు, లైబ్రరీల బలోపేతం, స్థానిక పరిశోధన ప్రోత్సాహం, ఓపెన్ యాక్సెస్ విధానాల అభివృద్ధి కూడా సమాంతరంగా అవసరం. జ్ఞానం కొద్దిమందికి పరిమితం కాకుండా సమాజంలోని ప్రతి వర్గానికీ అందుబాటులోకి రావడం నిజమైన విద్యా ప్రజాస్వామ్యానికి సూచిక అవుతుంది.

# ప్రజాస్వామ్య విలువలను కాపాడుకునే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉంది.



వడ్డేపల్లి మల్లేశం

**నేడు ఒకరిని అరెస్టు చేస్తే నాకేమీ అనుకుంటే వరుసగా అదే పని చేస్తారు. ప్రతిఘటించి, ప్రశ్నించి, ప్రజల పక్షాన పని చేస్తే కన్నెత్తి చూడరు. అంతిమ లక్ష్యం కూడా అదే కదా!**

ప్రపంచంలోనే అత్యున్నత స్థాయిలో విస్తృత రాజ్యాంగం కలిగి ప్రజాస్వామిక విలువలకు ప్రతిరూపమని భావించబడుతున్న భారత రాజకీయ చరిత్రలో ఆచరణలో ఇటీవల కాలంలో ప్రజాస్వామ్య విలువలు తెల్లబోతున్నాయి. రాజ్యం పరంగా పెట్టుబడిదారీ వర్గం పరంగా, భారతదేశంలో నిలువెల్లా పెనవేసుకొని ఉన్న కుల మత కోణంలో హింస వివక్షత అణచివేత ప్రజాస్వామ్య విలువలను అపహాస్యం చేయడం, హక్కుల కోసం చేసే పోరాటాలను తుంగలో తొక్కడం ఆనవాయితీగా మారిపోయింది. న్యాయవ్యవస్థ ఎంతో బలమైన రీతిలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను కూడా అవసరమైతే శాసించిన సందర్భాలు అనేకం అలాంటి న్యాయ వ్యవస్థను కూడా భయపెట్టడానికి వెనుకాడని రాజకీయ యంత్రాంగం ఈ దేశంలో ఉందని మేధావులు విశ్లేషకులు అభిప్రాయపడుతున్నప్పుడు ఇక సాధారణ ప్రజలకు ప్రజాస్వామ్య శక్తులకు రక్షణ ఎలా ఉంటుంది? వివక్షత వంచన ఏ రూపంలో కొనసాగిన ప్రతిఘటించడానికి ప్రజలు ఎప్పుడూ సిద్ధంగా ఉంటారు అది సహజం కూడా. విద్య, సంస్కృతి, విలువలు ఆ పోరాట చైతన్యాన్ని అందించడంలో కీలక భూమిక పోషిస్తాయి. సంపద కొద్దిమంది చేతుల్లో కేంద్రీకరించబడకూడదని ఆదేశిక సూత్రాలలో పొందుపరచుకొన్న ఆచరణలో మాత్రం దేశ సంపద 40 శాతం ఒక్క శాతం పెట్టుబడిదారు ల చేతుల్లో బలవుతూ ఉంటే రాజ్యాంగానికి ఆచరణకు ఉన్న తేడాను ఇప్పటికి పసిగట్టకపోతే ఎలా? ప్రజలను కంటిపాపలుగా పరిపాలన చేస్తామని మాట ఇచ్చి అధికారానికి వచ్చిన పాలకవర్గాలు అధికారం సొంతమైన తర్వాత తిరిగి 5 ఏళ్ల వరకు ఆ వైపు కన్నెత్తి చూడకుండా ఈ రకంగా ఉల్లంఘనల కు పాల్పడవచ్చు, పెట్టుబడిదారులను రక్షించవచ్చు, ఎగవేత దారులకు ప్రోత్సాహాన్ని అందించవచ్చు అనే పద్ధతిలో కొనసాగినప్పుడు సామాన్య ప్రజానీకానికి ఈ దేశంలో రక్షణ ఎలా ఉంటుంది?

**అన్ని పార్టీలది అదే ధోరణి:-**

ఒక రాజకీయ పార్టీ అధికారంలో కొనసాగినప్పుడు చేసిన చట్టాలు ప్రజాస్వామ్య బద్ధంగా ఉన్నాయో లేదా ప్రజల హక్కులకు విఘాతం కలిగించే రీతిలో ఉన్నాయా ఆలోచించే బాధ్యత ప్రతిపక్షాలకు ఉంటుంది కదా! సకాలంలో ఆలోచించి ప్రతిఘటించక అన్ని రాజకీయ పార్టీలు కూడా ఒకే తానులోని ముక్కల వలె సర్దుకుపోయి ఆ పార్టీ దిగి ఈ పార్టీ రాగానే మళ్లీ అధికారాన్ని చలాయించడానికి నియంతృత్వాన్ని కొనసాగించడానికి ఏమాత్రం వెనుకడుగు వేయడం లేదంటే పాలనలో ఏమాత్రం తేడా లేకుండా మూసలో పోసిన విధంగా ప్రజా వ్యతిరేక విధానాలను కొనసాగిస్తూ ప్రజాస్వామ్య శక్తులను అణచివేస్తూ పత్రికా మీడియా రచయితలు కవులు, కళాకారులు మేధావులు జర్నలిస్టులను నోరు మెదపకుండా చేసే ప్రయత్నం ముమ్మరంగా కొనసాగుతున్న ఈ దేశం ప్రజాస్వామ్య దేశం ఎలా అవుతుంది? ప్రజాస్వామ్యానికి మనం ఇచ్చుకున్న నిర్వచనాన్ని అయినా మార్చాలి లేకుండే పరిపాలనలో మౌలిక మార్పులకైనా సిద్ధ పడాల్సిన అవసరం ఉంది కదా! పార్లమెంటులో ప్రతిపక్ష నాయకుడిని అధికారపక్షం ప్రమాదకారిగా చిత్రీకరించిన సందర్భం ఏ రకంగా సామాన్య ప్రజానీకాన్ని రక్షిస్తుందో భరోసా ఇస్తుందో ఆలోచిస్తే ఒళ్ళు గగుర్పొడిచే వాస్తవాలు బయటపడతాయి కదా! వాక్ స్వాతంత్రం అంటే ప్రధానికి రాష్ట్రపతికి సామాన్య మానవునికి కూడా ఒకే రకమైన స్వేచ్ఛ ఉంటుందనే కదా దీని అర్థం. అలాంటప్పుడు తన భావాన్ని వ్యక్తం చేయడానికి, అనుమానాలను నివృత్తి చేసుకో చేసుకోవడానికి, హక్కులను సాధించుకోవడానికి, ప్రభుత్వాలను ఆలోచింప చేయడానికి సామాన్యుల నుండి అసామానుల వరకు వేసే ప్రతి అడుగు అడిగే ప్రతి ప్రశ్న వ్యతిరేకంగా తోచినప్పుడు ఇక ప్రజల మను గడ ఎలా? కనీస సౌకర్యాలకు నోచని అశేష పేద మధ్యతరగతి ఆదివాసి విభిన్న వర్గాల వారు నిరుపేదలు ఆకలి అని తమ ఆరాటాన్ని ప్రశ్నించకుండా అడగకుండా పాలకులు పంచిపెట్టగలరా? అది చరిత్రలో సాధ్యమైందా? స్వతంత్ర పోరాటంలో దేశాన్ని సాధించుకోవడానికి ఎందరో అమరులైతే కానీ నిజరూపం దాల్చలేదు. ఆ తర్వాత అనేక ప్రాంతీయ పోరాటాలు రైతు ఉద్యమాలు తెలంగాణలో జరిగిన సాయుధ పోరాటం రాష్ట్ర ఆవిర్భావాల కోసం జరిగినటువంటి ప్రజా పోరాటాలు సమానత్వం స్వేచ్ఛ ఆస్తుల పంపకం పేదరిక నిర్మూలన కోసం జరిగినటువంటి అనేక ఉద్యమాలు కూడా క్రమంగా పాలకులను ఆలోచింప చేయడం ద్వారా సాధించిన



పరిణామక్రమానికి ప్రతిరూపం నేటి పరిస్థితులు ఆర్థిక స్వావలంబన దేశాభివృద్ధి కాదా? నాడే ప్రశ్నించకుండా ఉంటే స్వాతంత్రం వచ్చేదా? తెలంగాణలో సాయుధ పోరాటం లేకుంటే భూస్వామ్య వ్యవస్థ ముసుగులో కొనసాగిన నిజాం రాచరిక పాలన అంతమయ్యేదా? అనేక రాష్ట్రాలు ఏర్పడడానికి జరిగిన పోరాటాన్ని ప్రతిఘటన అనుకుంటే రాష్ట్రాలు సా కారం అయ్యేవా? సుమారు నాలుగు దశాబ్దాలుగా సాగిన తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమం పురుడు పోసుకోకుంటే తెలంగాణ రాష్ట్రం వచ్చేదా? ప్రతి చోటా ప్రతిఘటన, ప్రశ్న, విమర్శ, ఎత్తుగడ, హక్కుల కోసం ఆరాటం పోరాటం అనివార్యమని అర్థమవుతూనే ఉంది కదా!

**సామాజిక బాధ్యతగా ఆలోచించాలి**

ఇటీవల కాలంలో ముఖ్యంగా మీడియా ప్రతినిధులపై, కవులు కళాకారులు మేధావులు హక్కుల సంఘాలు ఉద్యమకారులు బుద్ధి జీవుల పైన ప్రయత్న పూర్వకంగా ప్రణాళికబద్ధంగా జరుగుతున్న దాడులు చర్యలు అరెస్టులు అణచివేతను గమనిస్తే ప్రజా చైతన్యము ద్వారా ప్రజాసామిక విలువలను బలోపేతం చేసుకొని స మ సమాజ స్థాపన దిశగా పోయే ప్రయాణానికి అడ్డుకట్ట వేయడమేనని అర్థమవుతుంది. రచయితలు తమ అభిప్రాయాలు రాస్తారు మేధావులు ఆలోచన చేస్తారు పత్రికా రంగం పరిశోధనాత్మక రచనల ద్వారా ప్రజా సమస్యలకు పరిష్కారం చూపుతుంది. హక్కుల సంఘాలు ప్రయోగాత్మకంగా ప్రణాళికాబద్ధంగా ప్రజల సమస్యలకు పోరాట రూపానికి అండ దండగా నిలబడతారు. ఇదంతా కూడా ప్రజాస్వామ్యవద్దంగా జరుగుతున్నదే కదా! తోటి మనిషిని సాటి మనిషిగా చూడాలనే కనీస భావనకు విఘాతం కలిగించే ఏ చర్య కూడా ఈ విషయాలలో కనిపించడం లేదు కానీ పాలకులకు ఎందుకో ఇది నచ్చడం లేదు.


ఒక రచయిత పాలకుల గురించి సహె తు కమైన సందర్భోచిత విమర్శ చేస్తే క క్షకట్టి శిక్షించడానికి అరెస్టు చేయడానికి దుష్ప్రచారం చేయడానికి ఎంతకైనా తెగిస్తున్నారు. ఇక్కడే ప్రజలు ప్రజాస్వామి కవాదులు ఆలోచించాలి రాజ్యాంగబద్ధంగా రాజ్యాంగంలోని అధికరణముల ప్రకారంగా మనకు దఖలు పరచబడినటువంటి హక్కులను కాపాడుకునే క్రమంలో ప్రశ్నించడానికి వెనుకాడాల్సినటువంటి అవసరం లేదు. రాజ్యాంగంలో పొందుపరిచిన అంశాల మేరకే పాలకులు పరిపాలన చేయవలసి ఉంటుంది ప్రజలు తమ యొక్క ప్రతిస్పందన కనబరచవలసి ఉంటుంది. దీనికి ఏ వర్గం కూడా భిన్నంగా వ్యవహరిస్తే అది నేరమే అలాంటప్పుడు తమ హక్కుల కోసం తమ మనగడ కోసం ప్రజలు రచయితలు ప్రజల పక్షాన పోరాటం చేసేవాళ్లు హేతుబద్ధంగా ఆలోచించి వాస్తవాలను ప్రజలకు తెలియజేసే క్రమం నేరం ఎలా అవుతుందో ఆ పని చేసిన వాళ్ళు ఎలా నేరస్తులు అవుతారో చిత్రంగా ఉంది కదూ! ఇక మిగిలింది పరిశీలన చేసి న్యాయ అన్యాయ విచారణ చేయవలసిన బాధ్యత న్యాయ వ్యవస్థ పై మాత్రమే ఉంది. అనేక సందర్భాలలో పాలక పక్షాలను గట్టిగా మందలించి ప్రజల పక్షాన నిలబడిన కేసులు అనేకం ఈ దేశంలో. అదే సందర్భంలో ప్రజల కోసం పనిచేయకుండా నోళ్లు నొక్కిన సందర్భాలు కూడా లేకపోలేదని న్యాయనిపుణులు అభిప్రాయపడుతున్నారు.

ఒక రచయిత లేదా మేధావి కవి జర్నలిస్టు మాట్లాడితే కేసు పెట్టే ప్రయత్నం చేస్తే మిగతా సమాజం ఎందుకు మౌనంగా ఉండాలి? మన మాట వినిపించాలి మద్దతు అందించాలి లేకుంటే నేడు వాళ్ళ వంతు అయితే రేపు మన వంతు అనేది నగ్న సత్యం.ఈ దేశంలో ఎన్నో పోరాటాలతో ప్రభావితమై చైతన్యమై ప్రజాస్వామిక విలువలను పదిల పరుచుకున్న మనం కనీసం ఉన్న హక్కులు ఆ కాపాడుకోవడానికి ఒక్కటి కాకపోతే ఒక్కొక్కరిని వేరు చేయడానికి వెనుకాడరని తెలుసుకుంటే మంచిది. ప్రశ్నించిన వాడే నేరస్తుడు అయితే ప్రశ్నించవలసిన పరిస్థితిని కల్పించిన వాళ్ళు ఏమవుతారు? "ఎవరి పనిలో వారు నిమగ్నమై స్వార్థ చింతనకు బల్లై, ప్రశ్నించే మనస్తత్వం కొరవడి, బానిసగా బతకడానికి సిద్ధపడినటువంటి కొంతమంది, రకరకాల కారణాల వలన సమాజం నిస్తేజమైపోతున్నది ఇది ప్రజాస్వామిక విలువలకు మంచిది కాదు. ప్రజాస్వామ్య మ నుగడకు జాగరుకులైన ప్రజావళి చాలా అవసరం అని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాజ్యాంగ లక్షణాలలో పొందుపరిచిన విషయం మన అందరికీ తెలుసు. అదే సందర్భంలో ప్రజలు మెచ్చిన పాలనకు భిన్నంగా నడుచుకుంటే ప్రజలు తమకు నచ్చిన పాలన తెచ్చుకోవడానికి పోరాటం చేయాల్సిందే అని నిర్వహమాటంగా చెప్పిన రాజ్యాంగ నిర్మాత మాటలకు అర్థం లేదా?"





# భక్తి శ్రద్ధలతో బక్రీద్..



లబ్బయిక్ అల్లాహుమ్మ ఇది







లబ్బయిక్ లాశరీక లక లబ్బయిక్ ఇన్నల్ హంద, వల్ నీమత లకవల్ ముల్క్..లాశరీక లక్, అల్లాహు అక్బర్.. లా ఇలాహ ఇల్లల్లాహు వల్లాహు అక్బర్ వలిల్లాహిల్ హంద్ నినాదాలతో వీధులు, మజీదులు, ఈద్గాలు మారుమోగాయి. ఈదు ఉల్ అజ్హా వేడుక సందర్భంగా ఉమ్మడి జిల్లావ్యాప్తంగా శనివారం బక్రీద్ వేడుకలను భక్తి శ్రద్ధలతో జరుపుకున్నారు. ఉదయం నుంచే ముస్లీం సోదరులతో ప్రార్థన స్థలాలన్నీ కిటకిటలాడాయి. సామూహి క ప్రార్ధనలు అనంతరం మత గురువులు అందించే ధర్మ సందేశాలను విన్నారు. కరీంనగర్ లోని రేకుర్తి సాలెహ్ నగర్, చింతకుంట వద్ద ముస్లీం సోదరులు పెద్దఎత్తున తరలివచ్చి ప్రార్థనలో పాల్గొన్నారు. ట్రాఫిక్ పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు. వాహనాలన్నీ వర్క్ షాపు మైదానంలో పార్కింగ్ ఏర్పాటుచేశారు. ఎస్సారార్ కళా శాల నుంచి ఈద్గా వరకు వాహనాలను అనుమతించకుండా పర్యవేక్షించారు. బైపాస్ రోడ్డులో అహ్మద్ ఈద్గా, నగరంలోని వన్ టౌన్ పురాతన ఈద్గాల వద్ద పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు. నగర పాలక సంస్థ, విద్యుత్, వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది ఆధ్వర్యంలో ప్రత్యేక ఏర్పాట్లు చేసినందుకు ముస్లిం సమాజం పక్షాన ముఫ్తి ఘియాస్ కృతజ్ఞతలు తెలిపారు. సాలెహ్ నగర్ ఈద్గా వద్ద సదర్ ఖాజీ మన్జబత్ షా ఖాన్ నమాజ్ చేయించగా, మత పెద్ద ఈద్గా ఖతీబ్ ముఫ్తి మహమ్మద్ ఘియాస్ మొహియుద్దీన్ సందేశాన్ని అందించారు. ఈదుల్ అజ్హా పర్వ దినాన్ని ముస్లీం సోదరులు ఘనంగా జిల్లావ్యాప్తంగా

భక్తి శ్రద్ధలతో జరుపుకున్నారు. జిల్లాలోని పలు మండలాల్లో పండుగ ఈద్ నమాజు ఆచరించారు. కొందరు ముస్లీంసోదరులు తమ సమీప ముస్లిమేతర స్నేహితులను ఇండ్లకు ఆహ్వానించి సేమియా, పాయసం వడ్డించివారితో ఆనందం పంచుకున్నారు. ఈసందర్భంగా ముఫ్తి ఘియాస్ మొహియుద్దీన్ మాట్లాడుతూ హజరత్ ఇబ్రహీం అలైహివ సలాం, హజరత్ ఇస్మాయిల్ అలైహి సలాంలా త్యాగనిరతికి గొప్ప చిహ్నామే ఈ బక్రీద్ పండుగని చెప్పారు. అల్లాహ్ ప్రియ ప్రవక్తలైన వీరు త్యాగం చేసి, ఐదువేల సంవత్సరాలు గడుస్తున్నప్పటికీ నేటికీ వారి త్యాగస్మృతికి గుర్తుగా బక్రీద్ పండుగను నిర్వహించుకోవడం నేటికీ ఆనవాయితీగా వస్తుందన్నారు. భయపెట్టిస్తే భయపడడానికి ముస్లింలు పిరికి వాళ్ళు కాదని, దేశంలో రాజ్యాంగం కల్పించినటువంటి హక్కులను చట్టానికి లోబడి ఉండి పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. కొన్ని కరుడుగట్టిన అతివాద సంస్థలు బక్రీద్ నెల రాగానే ఆకాశము ఊడి పడ్డట్టు అనవసరమైన రాద్ధాంతాన్ని చేస్తున్నాయని విమర్శించారు. ముస్లింల రక్తంలో భయం లేదన్నారు. భారతదేశం ఏఒక్కరి సొత్తు కాదని, ఇది ప్రజాస్వామ్యయుత దేశమని, ఇక్కడ అన్ని కులాలు, మతాలు విభిన్న సంస్కృతుల మేలవింపు ఉందని భారతదేశం అంటేనే భిన్నత్వంలో ఏకత్వం ఈ దేశ ఔన్నత్య మని, ప్రపంచ దేశాలకు ఆదర్శంగా భారతదేశ సంస్కృతి ఉందని గుర్తు చేశారు. హజ్రత్ ఇబ్రహీం అలైహి సలాం, ఇస్మాయిల్ సలాంలా త్యాగాలను స్మరించుకోవాలని మహనీయ మహమ్మద్ ప్రవక్త సల్లం ఆశయాలకు అనుగుణంగా ప్రతి ముస్లిం జీవించాలని కోరారు. దేశాన్ని సుమారు 900 సంవత్సరాలకు పైచిలుకు ముస్లిం రాజులు పరిపాలించినప్పటికీ ఇక్కడి భూమిని వనరులను ఇక్కడి ఆస్తులను ఎక్కడికో ఎత్తుకెళ్లలేదని ఎవరు దోపిడీ చేయలేదని వాళ్లంతా ఇక్కడే పాలించబడి ఈ భూమిపైనే మరణించారని గుర్తు చేశారు. కేవలం ఓటు బ్యాంకు రాజకీయాల కోసం ముస్లింలను టార్గెట్ చేస్తూ అణగదొక్కాలని కుట్రలను కుతంత్రాలను సమర్థవంతంగా ముస్లింలందరూ ఏకతాటిపైకి వచ్చి ఎదుర్కోవాలన్నారు. దేశాన్ని 200 సంవత్సరాలు పరిపాలించిన ఆంగ్లేయులు దేశాన్ని దోపిడీ చేశారని ఈ దేశం కోసం ఆంగ్లేయులతో అలుపెరగని పోరాటం చేసి ముస్లింలు ప్రాణ త్యాగం చేశారని చెప్పారు. దోపిడీ చేసిన ఆంగ్లేయుల గురించి ఎవరు మాట్లాడారని దేశం గర్వించదగ్గ పనులు చేసిన ముస్లింలను మాత్రం ఆడిపోసుకోవడం అలవాటైపోయింది అన్నారు. ప్రపంచ చరిత్రలో ఎంతోమంది నియంత పాలకులను ఇస్లాం ధర్మాన్ని పాటించే ముస్లింలు భరించారని, కొన్ని సందరర్భాలలో తమ అస్తిత్వాన్ని నిలుపుకునేందుకు ఇస్లాం ప్రియ ప్రవక్తలు అలుపెరుగని పోరాటాలు చేశారని, తద్వారా ఇస్లాం గెలిచి నిలిచిందన్నారు. ఒక వర్గపు జీవన సంస్కృతి విధానాలను ఇతర ధర్మాలపై రుద్దుతామంటే కుదరదని, కొందరు ఇతరులను కవ్వించడానికి అప్పుడప్పుడు మన సహనానికి పరీక్ష పెడుతుంటారని కాసేపు సహనంతో పరీక్షను ఎదురుకోక తప్పదని, సహనం ఓపిక నశించిన తర్వాత జవాబు ఖచ్చితంగా దానికి అదే దొరుకుతుందన్నారు. ప్రజాస్వామ్య దేశంలో అందరికీ జీవించే హక్కు వారి ధర్మాల కనుగుణంగా ఉంటుందన్నారు. పోరాటాలు చేయడం ప్రాణాలను అర్పించడం చరిత్రలో ముస్లింలకు కొత్తేమీ కాదని ప్రవక్తల కాలం నుండి అనాదిగా వస్తున్నదే అని చెప్పారు ముస్లింలు ఎలాంటి విపత్కర పరిస్థితి ఎదురైనా ఆందోళన చెందవద్దని అసలే భయపడవద్దని మనతో ఎవరూ లేకున్నా మన దైవం అల్లా మనతో ఎప్పటికీ ఉంటాడని నమ్మకాన్ని కలిగి ఉండాలని పేర్కొన్నారు. ఇతరులు భయపెట్టిస్తే భయంతో బ్రతకడము ముస్లింల రక్తంలోనే ఉండదన్నారు. ప్రళయ దినం వరకు ఎన్నో విషమ పరీక్షలు ముస్లింలపై వస్తాయని వాటిని ఎదుర్కొని నిలిచినప్పుడే, అల్లాహ్ దృష్టిలో, ముస్లింల జీవితానికి సార్థకత ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం, ఎంఐఎం నగర అధ్యక్షుడు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్, మాజీ డిప్యూటీ మేయర్ అబ్బాస్ సమీ, ఈద్గా పీఆర్వో మహమ్మద్ రఫీ, అహ్మద్ హిష్జి, మాజీ కార్పొరేటర్ అరిఫ్ అహ్మద్, ముకరంపుర కార్పొరేటర్ మాజీద్ హుస్సేన్, వాజిద్ అలీఖాన్, కాంగ్రెస్ నాయకులు ఆమెర్, బిఆర్ఎస్ నేత కృష్ణ గౌడ్, మాజిద్ తదితరులు పాల్గొన్నారు.



# ఏటీసీ /ఐటిఐ కోర్సులకు దరఖాస్తుల ఆహ్వానం

కొడిమ్యాల ( జన సైన్యం న్యూస్.)



జిల్లాలోని నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించే లక్ష్యంతో ప్రభుత్వం అడ్వాన్స్ టెక్నాలజీ కోర్సులు (ఏటీసీ /ఐటిఐ ) ప్రారంభించిందని, యువత ఈ అవకాశాలను వినియోగించుకొని అభివృద్ధి బాటలో ముందుకు సాగాలని అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ సురేందర్ తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో పలు ఆధునిక సాంకేతిక కోర్సులకు ప్రవేశాలు ప్రారంభమైనట్లు వెల్లడించారు. అందులో భాగంగా మ్యానుఫ్యాక్చరింగ్ ప్రాసెస్ కంట్రోల్ అండ్ ఆటోమేషన్ -- ఎస్ఎస్సీ ఉత్తీర్ణుల కోసం ఒక సంవత్సరం కోర్సు, 40 సీట్లు.ఇండస్ట్రియల్ రోబోటిక్స్ అండ్ డిజిటల్ మ్యానుఫ్యాక్చరింగ్ టెక్నీషియన్ - ఎస్ఎస్సీ పాస్ అభ్యర్థులకు ఒక సంవత్సరం కోర్సు, 40 సీట్లు.ఆర్టిసన్ యూజింగ్ అడ్వాన్స్డ్ టూల్స్ - ఎస్ఎస్సీ పాస్ అభ్యర్థులకు 20 సీట్లు.వర్చువల్ అనాలిసిస్ అండ్ డిజైనర్ - ఫెమ్-ఎస్-ఎస్సీ పాస్ అభ్యర్థులకు రెండేళ్ల కోర్సు.అడ్వాన్స్డ్ సి ఎన్ సి.మిషనింగ్ టెక్నీషియన్--ఎస్ఎస్సీ పాస్ అభ్యర్థులకు రెండేళ్ల కోర్సు, 24 సీట్లు.మెకానిక్ ఎలక్ట్రికల్ వెహికల్ - ఎస్-ఎస్సీ పాస్ అభ్యర్థులకు రెండేళ్ల కోర్సు, 24 సీట్లు.ఇవే కాకుండా ఎలక్ట్రీషియన్ కోర్సు కూడా అందుబాటులో ఉన్నట్లు తెలిపారు.10వ తరగతి ఉత్తీర్ణులైన అభ్యర్థులు మే 25, 2026 నుండి జూన్ 8, 2026 వరకు ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.ఈ కోర్సులను యువత సద్వినియోగం చేసుకొని తమ భవిష్యత్తును తీర్చిదిద్దుకోవాలని అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ సురేందర్ కోరారు.

# మిల్లర్ల దోపిడీపై అధికారుల మౌనం ఎందుకు..?

## కవ్వ వేణుగోపాల్ రెడ్డి భారతీయ కిసాన్ సాంగ్ హుస్నాబాద్ డివిజన్ ఇంచార్జ్.

**జనసైన్యం సిటి**



క్వింటాలకు ఐదు కిలోల తరుగు, ప్రతి ట్రాక్టర్‌కు ఐదు బస్తాల కటింగ్, ఏ గ్రేడ్ వడ్లను బి గ్రేడ్‌గా చూపిస్తూ రైతులను మోసం చేస్తున్న మిల్లర్లపై వెంటనే శాఖాపరమైన చర్యలు తీసుకొని సంబంధిత మిల్లులను అధికారులు సీజ్ చేయాలని భారతీయ కిసాన్ సంఘ్ హుస్నాబాద్ డివిజన్ ఇంచార్జ్ కవ్వ వేణుగోపాల్ రెడ్డి డిమాండ్ చేశారు.రైతులకు నిజంగా న్యాయం చేయాలనే చిత్తశుద్ధి ఉంటే, వెంటనే మిల్లర్లపై విజిలెన్స్ విచారణ జరిపించాలని, అలాగే గ్రామాల వారీగా ఐకేపీ కొనుగోలు కేంద్రాలలో రైతులకు జరిగిన అన్యాయంపై రెవెన్యూ శాఖ, గ్రామ కార్యదర్శుల ద్వారా విచారణ చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు. మిల్లర్ల ముందు నష్టపోయిన రైతులతో కలిసి భారీ నిరసన కార్యక్రమం నిర్వహించనున్నట్లు ప్రకటించారు. ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించిన నాటి నుంచి మిల్లర్ల దోపిడీని అరికట్టాలని, రైతులకు అన్యాయం జరుగుతోందని పలుమార్లు రెవెన్యూ శాఖ, పౌరసరఫరాల శాఖ అధికారులకు తెలియజేసినా ఎలాంటి చర్యలు తీసుకోలేదని విమర్శించారు. ముఖ్యంగా హుస్నాబాద్ ప్రాంతంలో ఏ గ్రేడ్ వడ్లను బి గ్రేడ్‌గా మార్చి రైతులను తీవ్రంగా నష్టపరిచారని అన్నారు.మిల్లర్ల యజమానులు వడ్లను దించుకునే ముందు బస్తాల కటింగ్ పేరుతో అక్రమ వసూళ్లు చేశారని, అలాగే మిల్లుల్లో ఉన్న వే బ్రిడ్జుల వద్ద ప్రతి ట్రాక్టర్‌కు రూ.100 చొప్పున వసూలు చేశారని ఆరోపించారు. జిల్లా అధికారులు ఈ దోపిడీపై ఎందుకు స్పందించలేదని ప్రశ్నించారు. రైతులు పలుమార్లు కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లినా ఇప్పటివరకు మిల్లర్లపై చర్యలు తీసుకోకపోవడం దురదృష్టకరమన్నారు. రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లినా ఇప్పటివరకు చర్యలు ఎందుకు తీసుకోలేదో ప్రజలకు స్పష్టంగా చెప్పాలని డిమాండ్ చేశారు. ప్రతి గ్రామంలో ఎంతమంది రైతులకు అన్యాయం జరిగిందో వివరాలు సేకరించి, మిల్లర్లు ఒక్కో రైతు వద్ద నుండి ఎన్ని బస్తాలు తరుగు పేరుతో తీసుకున్నారో నివేదిక తెప్పించుకోని స్థానిక ఎమ్మెల్యే, రాష్ట్ర మంత్రి పొన్నం తగు చర్యలు తీసుకోవాలని కోరారు.అలాగే మిల్లర్లపై కఠిన చర్యలు తీసుకునేలా జిల్లా అధికారులకు ఆదేశాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.

# తెలుగువారి ఆత్మగౌరవ ప్రతీక అన్న నందమూరి తారక రామారావు



**జనసైన్యం సిటి**

తెలుగువారి ఆత్మగౌరవ ప్రతీక అన్న "నందమూరి తారక రామారావు" తెలుగు ప్రజలకు నిజమైన స్వతంత్రం అన్న ఎన్.టి.ఆర్ తో వచ్చింది.మహానాడు 2 వ రోజు అనగా తేదీ 28 మే 2026 విశ్వవిఖ్యాత నట సార్వభౌముడు తెలుగువారి ఆత్మగౌరవ ప్రతీక అన్న నందమూరి తారక రామారావు గారి జయంతి ఉత్సవాలను ఇల్లంతకుంట మండల కేంద్రంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర మాజీ అధికార ప్రతినిధి దామెర సత్యం మరియూ పార్లమెంటు మాజీ ఉపాధ్యక్షుడు అన్నాడి నరేందర్ రెడ్డి ల ఆధ్వర్యంలో స్థానిక బస్టాండ్ ఆవరణలో ఘనంగా నిర్వహించడం జరిగింది ముందుగా అన్నగారి చిత్రపటానికి పూలమాలలు వేసి,కేక్ కట్ చేసి స్వీట్లు మరియూ పండ్లు పంపిణీ చేయడం జరిగింది.అనంతరం దామెర సత్యం మాట్లాడుతూ...తెలుగువారి ఆత్మగౌరవాన్ని కాపాడేందుకే ఎన్ టి ఆర్ గారు స్థాపించిన తెలుగుదేశం పార్టీ నేడు దేశంలోనే బలమైన సంస్థాగత నిర్మాణం కలిగిన పార్టీ గా నిలిచింది అన్నారు. పార్టీ కేవలం భావోద్వేగానికే పరిమితం కాకుండా పేద ప్రజలకు 2 రూ కిలో బియ్యం,పేదలకు ఇళ్లు, సగం ధరకే జనతా వస్త్రాలు, మహిళలకు ఆస్తిలో సగం వాటా, పటేల్ పట్వారీ వ్యవస్థ రద్దు, మాండలిక వ్యవస్థ ఏర్పాటు తో పాటు అనేకమైన సంక్షేమ,అభివృద్ధి పథకాలను రూపొందించి అమలు పరిచిన ఘనత అన్న నందమూరి తారక రామారావు గారికే దక్కింది అన్నారు. "సమాజమే దేవాలయం ప్రజలే దేవుల్లు" అనే నినాదంతో సామాన్యుల గుండెల్లో నిలిచారు అన్న ఎన్ టి ఆర్ తెలుగు ప్రజల ఆస్తిగా, తెలుగు ప్రజల గౌరవ ప్రతీక గా ఆయన మన తెలుగు ప్రజలకు స్ఫూర్తి దాయకం అన్నారు.ఈరోజు రాష్ట్రంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో సంక్షేమ హాస్టల్ లను పరిచయం చేసి మండలానికి జూనియర్ కళాశాల,డిగ్రీ కళాశాల,రోడ్లు, వాటర్ ట్యాంక్ లు, అంగన్వాడీ భవనాలు లాంటి అనేకమైన అభివృద్ధి కార్యక్రమాలు చేయడం జరిగింది.అలాగే అనంతరం విజనరీ లీడర్, ప్రియతమ నాయకుడు "శ్రీ.నారా చంద్రబాబు నాయుడు" రాష్ట్రాన్ని అభివృద్ధి పదం లో నడిపిస్తూ,నారా లోకేష్ టెక్నాలజీ రంగాన్ని పటిష్ట పరచడం,తెలుగు జాతి గుండెల్లో ఎప్పటికీ చెరిగిపోనీ ముద్ర వేశారని అన్నారు.తెలంగాణ లో తెలుగుదేశం పార్టీ పూర్వ వైభవం కోసం ప్రతి నాయకుడు,కార్యకర్త పని చేయాలని పిలుపునిచ్చారు. గతంలో తెలుగుదేశం పార్టీ చేసిన సేవలను,సంక్షేమ పథకాలను,అభివృద్ధి పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి రాబోయే రోజుల్లో తెలుగుదేశం పార్టీ బలోపేతం పైన అందరూ కూడా బలంగా కృషి చేయాలని అన్నారు. చంద్రబాబు గారి నాయకత్వంలో మన లోకేష్ బాబు గారి వినూత్న ఆలోచనలతో పార్టీ మరింత ముందుకు వెళ్లాలని,సూర్య చంద్రులు ఉన్నంతకాలం తెలుగుదేశం పార్టీ ఉంటుందని ఆయన అన్నారు.ఈ కార్యక్రమం లో దామెర సత్యం తో పాటు పార్లమెంటు ఉపాధ్యక్షుడు అన్నాడి నరేందర్ రెడ్డి,సీనియర్ నాయకులు ఎర్రోజు కిషన్,మండల పార్టీ కన్వీనర్ గజభీమ్కర్ ఎల్లోజి,సీనియర్ నాయకులు కేతిరెడ్డి మల్లారెడ్డి,దొమ్మాటి లక్ష్మణ్ గౌడ్,ఎమ్.డి.ఇస్మైల్,జి.వెంకటయ్య,మిద్దె మైసయ్య,దుర్శెట్టి బాలయ్య తదితర నాయకులు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగింది.

# నిరాడంబర రాజకీయ నాయకుడిగా చొక్కారావుకు గుర్తింపు



**జనసైన్యం సిటి**

మాజీ ఎంపీ, మాజీ మంత్రి, మాజీ తెలంగాణ ప్రాంత అభివృద్ధి కమిటీ చైర్మన్ స్వర్గీయ జువ్వాడి చొక్కారావు వర్ధంతి సందర్భంగా నేడు కరీంనగర్ నగరంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నివాళులర్పణ కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి.ఈ సందర్భంగా ముందుగా కరీంనగర్ డిసిసి కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి కార్పొరేషన్ కాంగ్రెస్ అధ్యక్షులు వైద్యుల అంజన్ కుమార్, అర్బన్ బ్యాంకు చైర్మన్ కర్ర రాజశేఖర్ తదితరులు హాజరై, స్వర్గీయ జువ్వాడి చొక్కారావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

అనంతరం నగరంలోని వన్ టౌన్ పోలీస్ స్టేషన్ ఎదురుగా ఉన్న చొక్కారావు సర్కిల్ వద్ద కార్పొరేషన్ కాంగ్రెస్ నాయకులు వీర దేవేందర్ పటేల్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో కార్పొరేషన్ కాంగ్రెస్ అధ్యక్షులు వైద్యుల అంజన్ కుమార్, సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, అర్బన్ బ్యాంకు చైర్మన్ కర్ర రాజశేఖర్ తదితర ముఖ్య నాయకులు పాల్గొని చొక్కారావు విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.

ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ స్వర్గీయ జువ్వాడి చొక్కారావు తెలంగాణ ప్రాంత అభివృద్ధికి విశేష కృషి చేసిన మహానేత అని కొనియాడారు. ప్రజాసేవే లక్ష్యంగా ఎంపీగా పని చేసిన రోజుల్లో వారు ఢిల్లీ వరకు కూడా రైళ్లలో బస్సులలో ప్రయాణిస్తూ నిరాడంబర జీవితం కొనసాగించడంతోపాటు తెలంగాణ ప్రాంత అభివృద్ధి కోసం ఢిల్లీ పెద్దల ముందు గళం విప్పి వారు వేసిన ప్రణాళికలు నేడు మన కళ్ళ ముందు సాక్ష్యాలుగా కనబడుతున్నాయి ప్రజా సేవలో నిరంతరం శ్రమిస్తూ రాజకీయ జీవితాన్ని కొనసాగించిన ఆయన ఆశయాలను నేటి తరం నాయకులు ఆదర్శంగా తీసుకోవాలని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి, ప్రజా సమస్యల పరిష్కారానికి ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని అన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు మడుపు మోహన్, గుండాటి శ్రీనివాస్ రెడ్డి, పడిశెట్టి భూమయ్య, వంగల విద్యాసాగర్, కుంభాల రాజు కుమార్, మాదాసు శ్రీనివాస్, గడప శ్రీనివాస్, పెంట శేఖర్, శ్రీరాముల రమేష్, మార్క రాజు, ఖలీల్, కూన దామోదర్, సిరిపురం మనోజ్, తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోళ్లలో కరీంనగర్ జిల్లా ఆదర్శంగా నిలవాలి..

## పౌరసరఫరాల శాఖ డైరెక్టర్ శ్యాం ప్రసాద్ లాల్




**జనసైన్యం సిటి**

జిల్లాలో ధాన్యం కొనుగోళ్లను మరింత వేగవంతం చేయాలని, రైతులకు ఎక్కడా ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని పౌరసరఫరాల శాఖ డైరెక్టర్ శ్యాం ప్రసాద్ లాల్ అధికారులను ఆదేశించారు.



కరీంనగర్ కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్‌లో గురువారం సాయంత్రం జిల్లాలో ధాన్యం కొనుగోళ్ల పురోగతి, రైతులకు చెల్లింపులు, మిల్లులకు ధాన్యం తరలింపు తదితర అంశాలపై అడిషనల్ కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, ఆర్డీఓ కే మహేశ్వర్, పౌరసరఫరాల శాఖ మరియు వివిధ శాఖల అధికారులతో పాటు రైస్ మిల్లర్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా డైరెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో వరి ధాన్యం, మొక్కజొన్న కొనుగోళ్లను మరింత స్పీడ్ అప్ చేయాలని సూచించారు. ఇప్పటికే 115 కొనుగోలు కేంద్రాల్లో ప్రక్రియ పూర్తయ్యిందని, మిగతా కేంద్రాల్లో కూడా త్వరితగతిన కొనుగోళ్లు పూర్తి చేయాలని ఆదేశించారు.ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద ఎక్కడికక్కడ వెంటనే లోడింగ్ చేపట్టి మిల్లులకు తరలించాలని, మిల్లుల్లో కూడా సత్వరమే అన్లోడింగ్ జరిగేలా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. రైతులకు చెల్లింపులు ఆలస్యం కాకుండా వెంట వెంటనే వారి ఖాతాల్లో డబ్బులు జమ చేయాలని స్పష్టం చేశారు.అధికారులంతా సమన్వయంతో, పక్కా ప్రణాళికతో ముందుకు సాగాలని, కొనుగోళ్ల నిర్వహణలో కరీంనగర్ జిల్లా రాష్ట్రానికి ఆదర్శంగా నిలవాలని సూచించారు. టార్పాలిన్లు, హమాలీలు, లారీలు తదితర అవసరాల్లో ఎలాంటి కొరత లేకుండా ఎప్పటికప్పుడు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ఈ సమావేశంలో సివిల్ సప్లై అధికారి నర్సింగరావు, సివిల్ సప్లై డీఎం రజనీకాంత్, సహకార అధికారి రామానుజాచార్యులు, ఇతర శాఖల అధికారులు, రైస్ మిల్లర్లు పాల్గొన్నారు.

# అన్న ఆశయాలే భారతీయ నవజీవన్ పార్టీకి మార్గదర్శకం

**జనసైన్యం సిటి**



"సమాజమే దేవాలయం - ప్రజలే దేవుళ్లు" అని నమ్మి, పేద ప్రజల సంక్షేమం కోసం అహర్నిశలు శ్రమించిన యుగపురుషుడు, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, స్వర్గీయ నందమూరి తారక రామారావు గారి 103వ జయంతి సందర్భంగా భారతీయ నవజీవన్ పార్టీ (బీఎన్‌జీపీ) జాతీయ అధ్యక్షుడు బండి శ్రీనివాస్ శ్రీసన్ గారు వారికి ఘన నివాళులు అర్పించారు.?ఈ సందర్భంగా బండి శ్రీనివాస్ శ్రీసన్ గారు ఒక ప్రకటన విడుదల చేస్తూ.. తెలుగు నవనిర్మాణానికి, సామాన్యుడి రాజకీయ సాధికారతకు బాటలు వేసిన మహోన్నత నాయకుడు అన్నగారు ఎన్టీఆర్ అని కొనియాడారు. సినిమా రంగంలో దైవస్వరూపుడిగా కోట్లాది మంది హృదయాల్లో స్థానం సంపాదించుకున్న ఆయన, రాజకీయాల్లోకి వచ్చిన అతి తక్కువ కాలంలోనే అధికారంలోకి వచ్చి విప్లవాత్మక మార్పులకు నాంది పలికారని గుర్తుచేశారు.ముఖ్యంగా ఆయన ప్రవేశపెట్టిన:రూ. 2 కే కిలో బియ్యం పథకం,నిరుపేదలకు పక్కా గృహాల నిర్మాణం,మహిళలకు ఆస్తి హక్కు కల్పించడం,పరిపాలనా వికేంద్రీకరణ (మండల వ్యవస్థ),వంటి చారిత్రాత్మక నిర్ణయాలు నిరుపేదల, వెనుకబడిన వర్గాల బతుకుల్లో వెలుగులు నింపాయని కొనియాడారు. రైతులు, కూలీలు, మహిళలు, చిన్న వ్యాపారుల ఆత్మగౌరవాన్ని కాపాడటమే ధ్యేయంగా ఎన్టీఆర్ సాగించిన పాలన.. ప్రస్తుతం తమ భారతీయ నవజీవన్ పార్టీ ఆశయాలకు, 'రైతే రాజు - సామాన్యుడే పాలకుడు' అనే సిద్ధాంతానికి ఎల్లప్పుడూ స్ఫూర్తిదాయకమని శ్రీసన్ స్పష్టం చేశారు.,ఆ మహానాయకుడి ఆశయ సాధన కోసం, సమాజంలో సామాన్యుడి హక్కుల రక్షణ కోసం భారతీయ నవజీవన్ పార్టీ నిరంతరం ప్రజల పక్షాన నిలబడి పోరాడుతుందని ఈ సందర్భంగా ఆయన పునరుద్ఘాటించారు.